హైదరాబాద్ వార్త

విషాదఛాయలు..

తెలుగు అగ్ర కథనాయకుడు, నటశేఖరుడు, సూపర్‌స్టార్ క్రిష్ణ మృతితో నానక్‌రాంగూడ శోకసంద్రంలో మునిగిపోయింది. క్రిష్ణకు నానక్‌రాం గూడతో 30 ఏళ్ల అనుబంధం ఉంది. అనారోగ్యంతో క్రిష్ణ ఆసుపత్రిలో చేరిన వెంటనే గ్రామస్థులు ఆయన క్షేమంగా తిరిగి రావాలని కోరుకున్నారు. కానీ రోజంతా పోరాడిన క్రిష్ణ తుదిశ్వాస విడిచినట్లు తెలుసుకున్న నానక్‌రాంగూడ వాసులు స్థానికంగా ఉన్న ఆయన నివాసానికి బారులు తీరారు.

కృష్ణ భౌతిక కాయానికి నివాళ్లు అర్పించిన జూనియర్ ఎన్టీఆర్, వెంకటేష్

నటశేఖరుడికి నానక్‌రాంగూడతో 30 ఏళ్ల అనుబంధం

- సూపర్‌స్టార్ మృతితో శోకసంద్రంలో నానక్‌రాంగూడ గ్రామం
- ముగిసిన ఘట్టమనేని కృష్ణ శకం

గచ్చిబౌలి, నవంబరు 15 ప్రభాతవార్త : తెలుగు అగ్ర కథనాయకుడు, నటశేఖరుడు, సూపర్‌స్టార్ క్రిష్ణ మృతితో నానక్‌రాంగూడ శోకసంద్రంలో మునిగిపోయింది. క్రిష్ణకు నానక్‌రాంగూడతో 30 ఏళ్ల అనుబంధం ఉంది. అనారోగ్యంతో క్రిష్ణ ఆసుపత్రిలో చేరిన వెంటనే గ్రామస్థులు ఆయన క్షేమంగా తిరిగి రావాలని కోరుకున్నారు. కానీ రోజంతా పోరాడిన క్రిష్ణ తుదిశ్వాస విడిచినట్లు తెలుసుకున్న నానక్‌రాంగూడ వాసులు స్థానికంగా ఉన్న ఆయన నివాసానికి బారులు తీరారు. మూడు దశాబ్దాల పాటు తమ మధ్య ఉన్న నటశేఖరుడు తిరిగిరాని లోకాలకు వెళ్లాడని స్థానికులు శోకసంద్రంలో మునిగిపో యారు. 1984వ సంవత్సరంలో సూపర్‌స్టార్ క్రిష్ణ నాగాస్త్రం సినీమాలో నటించే క్రమంలో తొలిసారి నానక్‌రాంగూడకు వచ్చారు. నాడు నగరానికి దూరంగా చిన్నపల్లె టూరిగా ఉన్న ఈ ప్రాంతంపై మక్కువ పెంచుకున్న క్రిష్ణ నాగాస్త్రం సినీమా షుటింగ్ సమయంలోనే స్థానికంగా భూమిని కొనుగోలు చేశాడు. అనంతరం తాను కొనుగోలు చేసిన భూమిలో 1992లో ఇళ్లు నిర్మించుకున్నాడు. అప్పటి నుంచి ఇక్కడే నివాసం ఉంటున్నాడు. ప్రస్తుతం చుట్టు ఆకాశ హర్మ్యాలు, సాఫ్ట్‌వేర్ సంస్థ మధ్య క్రిష్ణ నివాసం ఉంటున్న విజయక్రిష్ణ గార్డెన్స్ ఉంది. దాదాపు 30 ఏళ్లుగా క్రిష్ణతో ఇక్కడి స్థానికులకు అనుబంధం ఉంది. స్థానికంగా ప్రతి సంవత్సరం నిర్వహించే రంగనాథస్వామి దేవాలయం బ్రహ్మోత్సవాల్లో క్రిష్ణ పాల్గొనే వారు. ముఖ్యంగా దేవాలయ పూజల్లో, స్థానికంగా నిర్వహించే అయ్యప్ప పూజల్లో, శుభ కార్యాల్లో క్రిష్ణ పాల్గొనే వారని స్థానికులు తెలిపారు. విజయనిర్మలతో కలిసి స్థానిక దేవాలయాల్లో ఏ కార్యక్రమం నిర్వహించినా క్రిష్ణ హాజరయ్యే వారని స్థానికులు గుర్తు చేసుకున్నారు. విజయనిర్మల మరణం అనంతరం క్రిష్ణ బయటకు రావడం తగ్గిం చారని గ్రామస్థులు తెలిపారు. ఓటు హక్కు సైతం క్రిష్ణ కుటుంబానికి ఇక్కడే ఉండడం తో స్థానికంగా ఉన్న పోలింగ్ బూత్‌లో క్రిష్ణ ఓటు హక్కును వినియోగించుకునే వారన్నారు. ఆరోగ్యం సహకరించకపోయినా గత ఎన్నికల్లో వీల్‌ఛైర్‌లో వచ్చి ఓటు వేసిన విషయాన్ని స్థానికులు గుర్తు చేసుకుంటున్నారు. క్రిష్ణ మరణం తెలుగు సినీ పరిశ్రమతో పాటు తమ గ్రామానికి తీరని లోటని వారు వాపోయారు.

మరోసారి తెరపైకి మెట్రో రెండో దశ

31 కి.మీ విస్తరణకు రూ.8,453 కోట్ల ప్రతిపాదనలు

ఈ మార్గాల్లో మెట్రో లేనట్టేనా..? గతంలో మరో ఐదు మార్గాల్లో రెండో దశ మెట్రో ప్రాజెక్టును ఏర్పాటు చేయాలని నిర్ణయించినప్పటికీ ఆ దిశగా అడుగులు పడకపోవడంతో ఈ కింది మార్గాల్లో మెట్రో అనుమానమే అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఎల్‌బీనగర్-హయత్‌నగర్, ఎల్‌బినగర్-ఫలక్‌నుమా-శంషాబాద్, మియాపూర్-పటాన్‌చెరు, తార్నాక-ఈసీఐఎల్, జేబీఎస్-మౌలాలి.

హైదరాబాద్, నవంబరు 15 ప్రభాతవార్త : మెట్రో రెండో దశ విస్తరణ చేపట్టాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ మేరకు ఆర్థిక తోడ్పాటు అందిం చాలంటూ మంత్రి కెటిఆర్ కేంద్ర మంత్రి హర్దీప్‌సింగ్ పురీకి లేఖ రాసిన నేపథ్యంలో రెండో దశ విస్తరణ మరోసారి తెరపైకి వచ్చింది. 31 కి.మీ విస్తరణకు గాను రూ.8,453 కోట్ల ప్రతిపాదన సిద్ధం చేశారు. బిహెచ్ ఈఎల్ నుంచి మియాపూర్ మీదుగా లక్డీకాపూల్ వరకు 26కిలోమీటర్ల నిడివిలో 23 స్టేషన్లతో కనెక్ట్ చేసే ప్రతిపాదన చేశారు. అలాగే నాగోల్ నుండి ఎల్‌బినగర్ వరకు 5కిలోమీటర్ల నిడివిలో నాలుగు స్టేషన్లను కనెక్ట్ చేసే ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు.

తొలిదశ ప్రాజెక్టులో భాగంగా ఎల్బీనగర్-మియాపూర్, జేబీఎస్-ఎంజీబీఎస్, నాగోల్-రాయదుర్గం మార్గంలో పబ్లిక్- ప్రైవేటు భాగస్వామ్యంతో చేపట్టిన ప్రాజెక్టుకు నిర్మాణ సంస్థ రూ.16వేల కోట్లు వ్యయం చేసింది.ఇప్పటికే నగరంలో 69,2 కిలోమీటర్ల నిడివితో 57 స్టేషన్లలో మెట్రో రైళ్లు పరుగులు పెడుతున్నాయి. ప్రతి రోజు సుమారు 4లక్షల మంది ప్రయాణికులు ఈ మార్గంలో ప్రయాణం చేస్తున్నారు. అయితే మెట్రో ప్రారంభమైనప్పటి నుండి ఇంకా నష్టాల బాట తప్పడం లేదు. గతేడాదిగా కోవిడ్ విజృంభణ తదితర కారణాలతో మెట్రోకు కష్టా లు నష్టాలు ప్రారంభమయ్యాయి. మెట్రో మాల్స్ నిర్మాణం, వాణిజ్య ప్రకటనలు, రవాణా ఆధారిత, రియల్టీ ప్రాజెక్టుల అభివృద్ధి ద్వారా భారీ గా రెవెన్యూ ఆర్జించవచ్చన్న నిర్మాణ సంస్థ అంచనాలు తలకిందుల య్యాయి. ఈ నేపథ్యంలో రెండోదశ ప్రాజెక్టును ప్రభుత్వం సొంత నిధులతో చేపట్టడం దాదాపు అసాధ్యమే. తాజా అనుభవాలతో మెట్రో ప్రాజెక్టులు వాణిజ్య పరంగా అంతగా గిట్టుబాటు కాదని రుజువుకావడం తో ప్రైవేటు నిర్మాణ రంగ సంస్థలు సైతం ఈ ప్రాజెక్టును చేపట్టేందుకు ముందుకు వచ్చే అవకాశాలు కనిపించడంలేదు.దీంతో రెండో దశ కింద చేపట్టే 31 కి.మీ విస్తరణకు గాను రూ.8,453 కోట్ల నిధులు కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌లో పొందుపర్చాలని రాష్ట్ర మంత్రి కెటిఆర్ సంబంధిత కేంద్ర మంత్రి హర్దీప్‌సింగ్‌కు ప్రతిపాదనలు పంపారు. మెట్రో రెండో దశ కింద బిహెచ్‌ఈఎల్-లక్డీకాపూల్ (2కి.మీ), నాగోల్-ఎల్బీనగర్ (5కి.మీ), మెట్రో మార్గాలకు సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వానికి పంపించారు.

రెండో దశ మెట్రో మార్గం ఇదీ.. బిహెచ్ఇఎల్ నుంచి గచ్చిబౌలి మీదుగా లక్డీకాపూల్ వరకు తీసుకొచ్చి ప్రస్తుత మెట్రో లైనులో కలిపేలా ప్రతిపాద నలు సిద్ధం చేశారు. ఈ మార్గం మొత్తంగా 26కి.మీ ఉంటుంది. బిహెచ్ఇఎల్ దగ్గర మెట్రో రైలు ఎక్కితే మియాపూర్ జంక్షన్, హఫీజ్ పేట, కొండాపూర్, గచ్చిబౌలి, బయోడైవర్సిటీ, షేక్‌పేట, టోలిచౌకీ, మెహిదీపట్నం, మాసాబ్‌ట్యాంక్ మీదుగా లక్డీకాపూల్ చేరుకుంటుంది. అక్కడ ప్రస్తుతం ఉన్న మెట్రో లైనులో కలుస్తుంది. నాగోల్ నుంచి ఎల్బీనగర్ మరో ప్రతిపాదన రూపొందించారు. ఈ మార్గంలో 5కి.మీ నిడివితో నాగోల్ మెట్రో నుండి బయలుదేరి అల్కాపురి, కామినేని మీదుగా వెళ్లి ఎల్బీనగర్ మెట్రో లైనులో కలిపేలా ప్రతిపాదన చేశారు.

నిపుణత్వకర్త సూపర్‌స్టార్ కృష్ణ

సాంస్కృతికరత్న డా. కె.ధర్మారావు

నాంపల్లి, నవంబరు 15 ప్రభాతవార్త : నానాటికీ నిత్యనూతనంగా విరాజిల్లుతున్న సాంకేతిక పరిజ్ఞా నాన్ని పుణికిపుచ్చుకొని, నిపుణత్వాన్ని తనదైన ప్రత్యేకశైలిలో రంగరించి ప్రకాశింపజేసి సినీరంగంలో తనకంటూ కనీవిని ఎరుగనిరీతిలో గుర్తింపు పొందిన మహోన్నత నటుడు, నిర్మాత, స్టూడియో అధిపతి, దర్శకుడు, డాషింగ్ డేరింగ్, సెన్సేషనల్ తెలుగు జేమ్స్‌బాండ్, లవ్లీ కౌబోయ్, సూపర్‌స్టార్‌గా విరాజి ల్లిన ఘంటమనేని కృష్ణ తెలుగు సినీజగత్‌లో ఫుల్ సినిమాస్కోప్, 70ఎంఎం సినిమాలకు తెరలేపి విభిన్న పాత్రల్లో అత్యంత అద్భుత నటనా చాతుర్యానికి మారుపేరుగా యావత్ తెలుగుజాతికి చిరస్మరణీయుడు, సినీరంగ కష్టజీవులపాలిటి పెన్నిధి అన్న ఫాస్ ఫిలిమ్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు, సాంస్కృతికరత్న డా. కె.ధర్మారావు తనకు ఆయనతో ఉన్న 4దశాబ్దాల ఆత్మీయ సంబంధాన్ని వల్లెవేసుకుం టూ ఆయన లేనిలోటు భర్తీచేయలేని దని ఘనని వాళులర్పిస్తూ కృష్ణ మృతికి ప్రగాఢ సంతాపాన్ని, ఆయన కుటుంబానికి సానుభూతిని తెలిపారు. ఈ సంతాపసభలో సినీదర్శకుడు రేలంగి నరసింహా రావు, ఎ.విజయకుమార్, డా. పి.కమల ప్రసాద రావు, యుగంధర్, భుజంగరావు, కె.ఎస్. మూర్తి తదితరులు పాల్గొని కృష్ణ చిత్రపటానికి పుష్పాం జలి ఘటించి ఘననివాళులర్పించారు.

చలి కాలంలో స్వెట్టర్లకు భలే గిరాకీ

చలి కాలంతో ప్రజలు స్వెట్టర్లు ఖరీదు చేస్తున్న దృశ్యం

చార్మినార్, నవంబరు 15 ప్రభాతవార్త : చలి కాలంలో రోజు,రోజుకు చలి పెరుగుతుం డటంతో స్వెట్టర్లకు భలే గిరాకీ పెరిగింది. ఉదయం, రాత్రి వేళల్లో ప్రజలు బయటకు వెళ్లే సమయంలో స్వెట్టర్లు ధరించి వెళుతున్నారు. శరీర రక్షణ కోసం వెచ్చగా ఉండే స్వెట్టర్లు, టోపీలు, దుప్పట్లను కొనుగోలు ప్రజలు కొనుగోలు చేయటంతో షాపులు రద్దీగా ఉంటున్నాయి. కోఠీ, కిషన్‌బాగ్, చాదర్‌ఘాట్,సిబిఎస్ రహదారులలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన షాపులలో ప్రజలకు కావలసిన స్వెట్టర్లు అమ్ముతున్నారు.కొనుగోలుదారులతో షాపులు రద్దీగా ఉంటున్నాయి. మదీనా, దివాన్‌దేవిడి, మహ్మద్ క్యాప్ మార్ట్, చార్మినార్ ప్రాంతాల షాపులలో స్వెట్టర్లు,మఫ్లేర్లు,టోపీలను చలి కాలం సందర్భంగా వ్యాపారులు విక్రయిస్తు న్నారు. రాత్రి వేళలో చలి తీవ్రత ఎక్కువగా ఉన్నందున ప్రజలు అత్యవసర పరిస్థితులలో మాత్రమే బయటకు వస్తున్నారు.చీకటి పడగానే ప్రజలు ఇండ్లకే పరిమితమవుతున్నారు.

ఆందోళన విరమించారు

నిజాం కళాశాల విద్యార్థులతో మంత్రి చర్చలు సఫలం ● 19లోగా దరఖాస్తులు చేసుకోవాలని ఆదేశాలు

సైఫాబాద్, నవంబరు 15 ప్రభాతవార్త: నిజాం కళాశాల హాస్టల్ విషయంలో విద్యార్థులకు రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి మధ్య మంగళవారం మధ్యాహ్నం జరిగిన చర్చలు ఎట్టకేలకు విజయవంతమయ్యాయి. గత 15 రోజులుగా విద్యార్థులు కళాశాల ప్రాంగణంలోనే ఆందోళనలు చేస్తున్న విషయం పాఠకులకు విధితమే. నిజాం కళాశాల గోల్డెన్ జూబ్లీ ఉత్సవాల సందర్భంగా పూర్వ విద్యార్థి, రాష్ట్ర మంత్రి కెటిఆర్ డిగ్రీ చదువుతున్న అమ్మాయిలకు కళాశాల ప్రాంగణంలోనే హాస్టల్ నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ ప్రకారం ప్రభుత్వం హాస్టల్‌ను నిర్మించింది. కాగా ఈ హాస్టల్‌లో పిజి విద్యార్థులకు ప్రవేశం కల్పిస్తామని ఉస్మానియా యూనివర్సిటి వైస్-చాన్సలర్, కళాశాల ప్రిన్సిపల్ ప్రకటించారు. దీంతో డిగ్రీ చదువుతున్న అమ్మాయిలు తమ కోసం నిర్మించిన హాస్టల్‌లో పిజి విద్యార్థులకు ఏలా అవకాశం కల్పిస్తారని, తమకే అవకాశం కల్పించాలని ఆందోళనలు చేపట్టారు. ఈ విషయాన్ని గ్రహించిన కెటిఆర్ విద్యార్థుల సమస్యలను పరిష్కారించాలని టిట్టర్ ద్వారా రాష్ట్ర విద్యా శాఖ మంత్రిని కోరారు. కాగా ఇటీవల విద్యాశాఖ మంత్రి ఒకే రోజున రెండు సార్లు విద్యార్థులతో చర్చలు జరిపారు. చర్చల్లో మంత్రి 50 శాతం సీట్లు డిగ్రీ విద్యార్థులకు మిగిలిన 50 శాతం సీట్లు పిజి విద్యార్థులకు కేటాయిస్తామని ప్రకటించి సర్కులర్ జారీ చేశారు. ఇందుకు విద్యార్థులకు అంగీకరించకుండా తిరిగి ఆందోళనలను చేపట్టారు. దీంతో మంగళవారం సబితాఇంద్రారెడ్డి వైస్-చాన్సలర్, ప్రిన్సిపల్ తదితరుల సమక్షంలో 10 మంది విద్యార్థులతో చర్చలు జరిపారు. హాస్టల్‌లో డిగ్రీ విద్యార్థులకు (అబ్బాయిలకు) ఏ నిబంధనల ప్రకారం హాస్టల్‌లో సదుపాయం కల్పిస్తున్నారో ఆదే నిబంధనల ప్రకారం అమ్మాయిలకు కల్పిస్తామని మంత్రి హామీ ఇవ్వడం జరిగింది. ఈ నెల 19వ తేదీలో డిగ్రీ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ఈ మేరకు కళాశాల ప్రిన్సిపల్ సర్కులర్ విడుదల చేశారు. దీంతో ఆందోళనలను విరమిస్తున్నామని ప్రకటించారు. విద్యార్థులు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు. బాణా సంచా కాల్చారు. విద్యా శాఖ మంత్రి వైస్-చాన్సలర్, కళాశాల ప్రిన్సిపల్‌పై అగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది.

అంతకు ముందు రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం ఆర్.కృష్ణయ్య, ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ డాక్టర్ సుధాకర్,

మంత్రి సబితాఇంద్రారెడ్డితో చర్చలు జరుపుతున్న విద్యార్థులు

ఐఎఫ్‌టియు నాయకురాలు ఎస్.ఎల్.పద్మ, జనసేన విద్యార్థి విభాగం అధ్యక్షు డు మిరియాల రామకృష్ణ తదితరులు విద్యార్థుల ఆందోళనకు సంఘిభావం వ్యక్తం చేస్తూ సంపూర్ణంగా మద్దతు ప్రకటించారు. ప్రభుత్వం తక్షణమే విద్యార్థుల డిమాండ్‌ను అమలు చేయకపోతే అన్ని రాజకీయ పార్టీ, ప్రజా సంఘాలు, విద్యార్థి యువజన సంఘాలతో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ఆర్.కృష్ణయ్య, సుధాకర్ హెచ్చరించారు. ఈ సందర్భంగా వందలాది మంది విద్యార్థులకు సుధాకర్ భోజన సౌకర్యం ఏర్పాటు చేశారు. అందోళనలు కొనసాగినంత కాలం విద్యార్థులకు భోజన సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు.

ఎబివిపి విద్యార్థులు అరెస్టు..

ఇదిలా ఉండగా మంగవారం ఉదయం ఎబివిపి విద్యార్థులు బషీర్‌బాగ్‌లోని విద్యా శాఖ మంత్రి కార్యాలయాన్ని ముట్టడించారు. తక్షణమే నిజాం కళాశాల హాస్టల్‌లో డిగ్రీ అమ్మాయిలకు ప్రవేశాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. దీంతో అక్కడ ఉద్రిక్తత పరిస్థితి ఏర్పడింది. పోలీసులు విద్యార్థులను బలవంతంగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా తొక్కిసలాట కూడా జరిగింది. అరెస్టుయిన వారిలో ఎబివిపి కార్యదర్శి ప్రవీణ్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శి కమల్‌సురేష్ తదితరులు ఉన్నారు.

స్వార్థంతో కాకుండా దేశ సమాజం కోసం పాటుపడాలి : డా. కె.వి.రమణాచారి

జనార్ధన్‌రావుకు నరసింహారావు సాహితీసేవా పురస్కారాన్నందిస్తున్న రమణాచారి, కిషన్‌రావు, చంద్రప్రకాశరావు, ఉడయవర్లు తదితర అతిథులు

నాంపల్లి, నవంబరు 15 ప్రభాతవార్త : శ్రీకృష్ణ దేవరాయ తెలుగు భాషా నిలయం 1901లో స్థాపింపబడిందని, 121ఏళ్లకుపైగా గొప్ప చరిత్ర కలిగిన ఈ సంస్థలో మనం చూస్తున్నవి, కూర్చుకొంటున్నాము కలుస్తున్నామంటే జీవితంలో గుర్తుపెట్టుకొనే స్థితివున్న సంస్థను స్మరించుకొంటూ దీని గోడలను నమస్కరించుకొని వీటిపై ఉన్న చిత్రపటాలు తెలంగాణకు రెండు కళ్లయిన పోతన, సోమన తదితర పెద్దలను వీక్షిస్తూ నేడు ఇక్కడ ఎం.ఎల్.నరసింహారావు జయంతిని నిర్వహించుకొంటున్నామంటే మహోన్నత కార్యక్రమమని, ఆయన పేరున ప్రముఖ రచయిత ఎ.వి.జనార్ధన్‌రావుకు సాహితీసేవా పురస్కారం అందించడం ఎంతో సబబుగా ఉందన్న తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి ఎం.ఎల్.నరసింహారావుకు ఘన నివాళులు, ఎ.వి.జనార్ధనరావు అభినందనలు తెలియజేసి ప్రతీఒక్కరూ ఎవ్వరికివాళ్లు కేవలం తమకోసమే కాకుండా దేశం, సమాజం కోసం పాటుపడుతూ ఆలోచిస్తేనే మంచిపనులు జరుగుతాయని, అప్పుడే సర్వత్రా సర్వతోముఖాభివృద్ధి సాధ్యపడుతుందని స్పష్టం చేశారు. శ్రీకృష్ణదేవరాయ తెలుగుభాషా నిలయం ఆధ్వర్యంలో రావిచెట్టు రంగారావు సభామందిరంలో జరిగిన సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డా. కె.వి.రమణాచారి విశిష్ట అతిథులు ఆచార్య వి.కిషన్‌రావు, కె.చంద్రప్రకాశరావు, భాషానిలయం కార్యదర్శి టి.ఉడయవర్లు తదితరులతో కలిసి ప్రముఖ రచయిత ఎ.వి.జనార్ధనరావును ఘనంగా సత్కరించి డా. ఎం.ఎల్.నరసింహారావు సాహితీసేవా పురస్కారాన్ని, బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వం పోటీల్లో విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు.

శబరిమలైకి ప్రత్యేక బస్సులు

డిఎం రాంమోహన్

కంటోన్మెంట్, నవంబర్ 15 ప్రభాతవార్త: అయ్యప్ప స్వాములు శబరిమలైపంబ దేవాలయానికి వెళ్లే భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక బస్ సర్వీస్‌లను ఏర్పాటు చేసినట్లు కంటోన్మెంట్ డిపో మేనేజర్ ఎల్.రాంమోహన్ తెలిపారు. మంగళవారం జెబిఎస్‌లోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో నగరం లోని వివిధ కాలనీలు, బస్తీల నుంచి శబరిమలై పంబకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సును ఏర్పాటు చేశామన్నారు. 30 నుంచి 40 వరకు పంబకు వెళ్లే ప్రయాణికులు తిరిగి వచ్చే వరకు వివిధ పుణ్యక్షేత్రాలను దర్శించుకొని వచ్చే వరకు వారి వెంటే తమ బస్సు ఉంటుందన్నారు.

కెపిహెచ్‌బి కాలనీ శ్రీహర్ష కన్‌స్ట్రక్షన్‌పై

ఐటిశాఖ అధికారుల సోదాలు

కెపిహెచ్‌బి కాలనీ, నవంబర్ 15, ప్రభాతవార్త : కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని కెపిహెచ్‌బి డివిజన్ కార్పోరేటర్ మందాడి శ్రీనివాసరావుకు చెందిన శ్రీ హర్షకన్ స్ట్రక్షన్‌పై ఐటిశాఖ అధికారులు సోదాలు నిర్వహించారు. సోమవారం నుండి మంగళవారం కూడా నిర్మాణ కంపెనీలతో పాటు కార్యాలయంలో సోదాలు నిర్వహించారు. ఐటిశాఖకు చెందిన పది మంది అధికారుల బృందంతో కార్పోరేటర్ శ్రీనివాస్‌రావు నివాసానికి సమీపంలో ఉన్న శ్రీహర్ష కన్‌స్ట్రక్షన్ కార్యాలయంలో సోదాలు చేశారు. శ్రీహర్ష కన్‌స్ట్రక్షన్ నిర్మాణ సంస్థ పన్ను ఎగవేతకు పాల్పడిన కారణంగా సోదాలు చేసినట్లు ప్రాథమికంగా తెలసింది. కూకట్‌పల్లి, కెపిహెచ్‌బికాలనీ తదితర ప్రాంతాల్లో గల కొన్ని కన్‌స్ట్రక్షన్స్ కంపెనీలు ఐటిశాఖ పన్ను ఎగవేతకు పాల్పడినట్లు తెలుస్తుంది. ఈ కారణంగా సోదాలు ముమ్మరం చేసినట్లు అధికారులు తెలిపారు.

మావయ్య ఇంటికి వచ్చి అదృశ్యం

పేట్‌బషీరాబాద్, నవంబర్ 15 ప్రభాతవార్త: రాజస్థాన్ రాష్ట్రం నుంచి నగరంలోని తన మావయ్య ఇంటికి వచ్చిన మహిళ అదృశ్యమైన సంఘటన పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. రాజస్థాన్‌కి చెందిన మమత చౌదరి(21)25 రోజుల క్రిందట హైదరబాద్ నగరంలోని పద్మానగర్ ఫేజ్2 కుత్బుల్లాపూర్‌లో నివాసం ఉంటున్న తన మావయ్య పునా రామ్ ఇంటికి వచ్చింది. ఈనెల 13న పున్నారామ్ ఇంటి సమీపంలో ఉన్న గ్రౌండ్‌లో ఆడుకుంటున్న తన తమ్ముడి కుమారులను తీసుకురావడానికి మమత చౌదరీ బయటకు వెళ్ళింది. అయితే కొంత సమయం తరువాత పున్నారామ్ తమ్ముడి కుమారులను ఇంటికి కొద్ది దూరంలో వదిలిపెట్టి ఎవరికి చెప్పకుండా వెళ్ళిపోయింది. ఈ విషయం తెలుసుకున్న మమత చౌదరీ మామయ్య చుట్టుపక్కల, బంధువుల ఇంటి వద్ద వెతకి చివరకు తన అక్కకు ఫోన్‌లో విషయం తెలుపగా ఇక్కడికి రాలేదని తెలిపింది. దీంతో భయాందోలనకు గురైన పున్నారామ్ హీరాలాల్ కుమారుడు దినేష్‌చౌదరిపై అనుమానం ఉన్నట్లు పేట్‌బషీరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

కాచిగూడలో అదృశ్యం.. ఫతేనగర్ వద్ద రైలుకిందపడి ఆత్మహత్య

హైదరాబాద్, నవంబర్ 15, ప్రభాతవార్త: కాచిగూడలో అదృశ్యమైన ఓయువతి సనత్ నగర్ సమీపంలోని ఫతేనగర్ వద్ద రైలు కిందపడి ఆత్మహత్య చేసుకుంది. ఈవిషాదకర సంఘటన ఆలస్యంగా తెలిసింది. గోల్నాక కార్ఖానా వీధిలో నివాసం ఉంటున్న రాజు కుమార్తె కె.శ్రావణి (18) ఇంటర్ వరకు చదువుకుని ప్రైవేట్ సంస్థలో ఉద్యోగం చేస్తుంది. ఈనెల 12న ఇంటి నుంచి బయ టకు వెళ్ళిన శ్రావణి తిరిగి రాలేదు. దీంతో తల్లిదండ్రులు, బంధువులు, స్నేహితుల ఇళ్లలో వెతికినా ఆమె ఆచూకీ లభించ కపోవడంతో తల్లికృష్ణవేణి ఈనెల 13న కాచిగూడ పిఎస్ లో ఫిర్యాదు చేసింది. పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. అయితే శ్రావణి సోమవారం రాత్రి ఫతేనగర్ వద్ద రైలుకింద పడి ఆత్మహత్య చేసుకుంది. ఈవిషయంపై పోలీ సులకు సమాచారం అందించింది. దీంతో శ్రావణి కుటుంబంలో ఆత్మహత్య చేసుకునే పరిస్థితి తమ కుమార్తెకు ఎందుక వచ్చిందని తల్లిదండ్రులు కన్నీటిపర్యంత మయ్యారు. ఆత్మహత్యకుగల కారణాలను ఆరా తీస్తున్నారు.

మాదక ద్రవ్యాలు విక్రయిస్తున్న సూడాన్ దేశస్తుడి అరెస్ట్

చాంద్రాయణగుట్ట, నవంబరు 15, ప్రభాతవార్త : నగరంలో మాదక ద్రవ్యాలు విక్రయిస్తున్న ఓ సూడాన్ దేశస్తుడిని హైదరాబాద్ నార్కొటిక్ వింగ్, ఫలక్‌నుమా పోలీసులు సంయుక్తంగా దాడి చేసి నిందితుడిని అదుపులోకి తీసుకొని అతని వద్ద నుండి సుమారు 12 గ్రాముల ఎండిఎంఏ నార్కొటిక్ డ్రగ్స్, సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకొని రిమాండుకు తరలించినట్లు హైదరాబాద్ నార్కొటిక్స్ ఎన్స్‌పోర్స్‌మెంగ్ వింగ్ డిసిపి గుమ్మి చక్రవర్తి తెలిపారు. మంగళవారం దక్షిణ మండలం పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. సూడాన్ దేశానికి చెందిన మహ్మద్ యాకూబ్ మహ్మద్ అలీ(31) బెంగళూరులో ఉంటూ హైదరాబాద్ నగరంలో గత కొన్ని రోజులుగా కావాల్సిన వారికి డ్రగ్స్‌ను విక్రయిస్తున్నాడు. ఫలక్‌నుమా ప్రాంతానికి చెందిన మహ్మద్ ఓబేద్ సాలేహాల్ అథేరి వద్ద 5 గ్రాముల డ్రగ్స్ ఫలక్‌నుమా పోలీసులకు తనిఖీల్లో దొరికింది. మహ్మద్ ఓబేద్‌ను అదుపులోకి తీసుకొని విచారించగా సూడాన్ దేశానికి చెందిన మహ్మద్ యాకూబ్ మహ్మద్ అలీ వద్ద నుంచి కొనుగోలు చేస్తున్నట్లు విచారణలో తెలిపారు. సమాచారం తెలుసుకున్న ఫలక్‌నుమా, నార్కొటిక్ ఎన్స్‌పోర్స్‌మెంట్ పోలీసులు మహ్మద్ యాకూబ్ మహ్దద్ అలీని అదుపులోకి తీసుకొని అతని వద్ద నుండి సుమారు 1లక్షా 20వేలు విలువ చేసే 12 గ్రాముల డ్రగ్స్, ఓ సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకొని రిమాండుకు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

కంటోన్మెంట్ సిఈఓలకు అభినందనలు

కంటోన్మెంట్, నవంబర్ 15, ప్రభాతవార్త : సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు సీఈఓగా డి.మధుకర్ నాయక్ మంగళవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇంతకు ముందు పనిచేసిన సిఈఓ అజిత్ రెడ్డి బెంగుళూర్‌లోని ఐ.డి.ఇ.ఎస్‌గా అజిత్ రెడ్డి బదిలీ అయిన సందర్భంగా మంగళవారం కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ మెంబర్ జె.రామక్రిష్ణ, మాజీ బోర్డు ఉపాధ్యక్షురాలు భానుక నర్మధ, మాజీ బోర్డు సభ్యురాలు అనురాధ రామక్రిష్ణలు మర్యాదపూర్వకంగా కలిసి ఇరువురికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సిఈఓ విజయ్‌కుమార్ బాలన్ నాయర్, బిజెపి నాయకులు భానుక మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

మధుకర్ నాయక్‌కు అభినందనలు తెలుపుతున్న దృశ్యం

జిహెచ్ఎంసి ఉద్యోగులను విధుల నుంచి తొలగిస్తే సహించేది లేదు

కంటోన్మెంట్, నవంబర్ 15, ప్రభాతవార్త : జిహెచ్ఎంసిలోని వివిధ విభాగాల్లో పనిచేస్తున్న ఉద్యోగులను తొలగించాలని తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మంగళవారం జిహెచ్ఎంసి కార్మిక కో-అపరేటీవ్ క్రెడిట్ సొసైటీ అధ్యక్షుడు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం జోనల్ కమిఽషనర్ శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జెడ్‌సీ మాట్లాడుతూ జిహెచ్ఎంసిలోని 4వ తరగతి ఉద్యోగులను తొలగించాలనే ఆలోచన పుకార్లని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి కార్మిక నాయకులు ఇ.క్రిష్ణ, ఎస్. సంజీవ, కె.దశరత్, సత్య నారాయణ, కొమురయ్య, ఉదయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

బాలలను వేధించడం, బెదిరించడం నేరం
- డిసిపి శిల్పవల్లి

హైదరాబాద్, నవంబర్ 15, ప్రభాతవార్త : బాలలను,వేదించడం,బెదిరించడం శిక్షార్హమైన నేరమని, అందుకు ఎన్నో కటిన శిక్షలు ఉన్నాయని మాదాపూర్ డిసిపి శిల్పవల్లి అన్నారు. ఈమేరకు బాలల దినోత్సవం సందర్భంగా సన్‌సిటీలోని గ్లెన్‌డెన్ అకాడమీలో "యాంటీ బుల్లియింగ్ స్కాడ్ ను ప్రారంభించారు. దీనికి డిసిపి శిల్పవల్లి ముఖ్యఅతిథిగా హాజరై విద్యా ర్థులచేత " బిఎ బడ్డి నాట్ బుల్లీ"" అంటూ యాంటీ బుల్లీయింగ్ స్కాడ్ " ప్రతిజ్ఞ చే యించారు. అలాగే సైబర్ నేరగాళ్ల బెది రింపులు, సామాజిక మాధ్యమాల్లో ముప్పును ఎలా ఎదుర్కోవాలో అనే అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పేరెంట్ టీమ్ సభ్యుడు నివియా ఆనంద్, సైబరాబాద్ కమిషనరేట్ సైబర్‌సెక్యూరిటీ వింగ్‌తో సహకరిస్తున్న కన్సల్టెంట్‌లీనా శివకుమార్, సైబర్ నేరాలు, సోషల్‌మీడియా నేరాల గురించి సమాజంలో అవగాహన కల్పించడానికి ప్రత్యేకంగా కృషి చేశారు.అలాగే గ్లెన్‌డేల్ బస్సులలో కూడా బాలలహక్కు చట్టాలపై పలు పోస్టర్లు ప్రదర్శించారు. అకాడమీ అసిస్టెంట్ డైరెక్టర్ మినుసలూజా, ప్రిన్సిపల్ కమీల, ఈవెంట్స్ కోఆర్డినేటర్ ఫణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిజ్ఞ చేయిస్తునన్న డిసిపి శిల్పవల్లి

అన్ని గుణములలోకెల్లా సేవాగుణం మిన్న
- బిసి కమిషన్ ఛైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావు

పురస్కారగ్రహీతలతో వకుళాభరణం కృష్ణమోహన్‌రావు

రవీంద్రభారతి, నవంబరు 15, ప్రభాతవార్త :మనిషి గుణములలో అన్నింటికన్నా సేవాగుణం ఎంతో మిన్న, మహోన్నతమైనదని, సమాజంలో గొప్పదైన సేవాచేసే తత్వాన్ని ప్రతీఒక్కరూ అలవర్చుకో వాలని తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ ఛైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావు అన్నారు. మాన వసేవే మాధవసేవగా, సామాజికసేవ యే పర మాత్మకంగా కొనసాగుతున్న ఉజ్వల సామాజిక స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో రవీంద్రభారతిలోని సమావేశ మం దిరంలో వివిధరంగాల్లో విశిష్ట సేవలందిస్తున్న సేవాతత్పరులకు వారి అత్యున్నత సేవలకు గుర్తింపుగా సీనియర్ పాత్రికేయుడు ఎన్.సత్య నారాయణ యాదవ్ నేతృత్వంలో, సరస్వతీ ఉపాసకుడు, ప్రఖ్యాత సంఖ్యాశాస్త్ర నిపుణుడు దైవజ్ఞశర్మ సభాధ్యక్షతన జరిగిన సేవార త్న పుర స్కారాల ప్రదానో త్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వకుళాభరణం విశిష్ట అతిథులు శివనరసింహన్, విగ్నేష్, సంస్థ అధ్యక్షురాలు ఎం.లక్ష్మీ తదితరులతో కలిసి పలువురు ప్రముఖ సేవామూ ర్తుల ను ఘనంగా సత్క రించి సేవారత్న పురస్కారాలను ప్రదానంచేసి సమాజంలో తమ తమ విశేషసేవలను మరింతగా కొనసాగిస్తూ ఆదర్శప్రాయులుగా నిలవాలని సూ చిస్తూ కొనియాడారు. సభకుముందు, సభానంతరం రిషికా డ్యాన్స్ అకాడమీ చిన్నారుల నృత్యప్రదర్శ నలు హాజరైన ఆశేష ప్రేక్షకులను ఆకట్టుకొని మంత్రముగ్ధులను చేశాయి.

ఉద్యమాలకు ఊతం ఇచ్చింది పుస్తకం ఒక్కటే

చిక్కడపల్లి : సామాజిక రుగ్మతలను, దురాచారాలను, రూపుమాపింది, ఉద్యమాలకు ఊతం ఇచ్చింది పుస్తకమని తెలంగాణ బీసీ కమిషన్ ఛైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు అన్నారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ను పురస్కరించుకుని అశోక్‌నగర్ నగర కేంద్ర గ్రంథాలయంలో ఛైర్‌పర్సన్, కార్యదర్శి పద్మజ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను వకుళాభరణం కృష్ణమోహన్‌రావు ప్రారంభించారు. మారుతున్న పరిస్థితుల నేపథ్యంలో యువతకు అనేక పుస్తకాలు గ్రంథాలయాల్లో లభ్యమవుతున్నాయని, ఈ సౌకర్యాన్ని యువత ఉపయోగించుకుని గొప్పగా ఎదగా లన్నారు. తెలంగాణ ప్రభుత్వం గ్రంథాలయాల్లో అనేక పుస్తకాలను అందుబాటులో ఉంచడం శుభపరి ణామం అని, నిధులు కూడా భారీగా కేటాయించడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో తెలంగాణ జిల్లా గ్రంథాలయ సంస్థ పెన్షనర్ల అసొసియేషన్ అధ్యక్షుడు కొక్కుల దేవేందర్, గ్రేడ్-1 లైబ్రేరియన్‌లు ఎల్.చంద్రకళ, ఎం.సుబ్బలక్ష్మి, ఉద్యోగ సంఘం నేతలు అయోధ్య, బొల్లం మహేం దర్, ఉద్యోగులు అవినాష్‌రావు, సుకేశ్‌కుమార్, వెంకటేశ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభిస్తున్న వకుళాభరణం కృష్ణమోహన్‌రావు

కేరళ ఎక్సైజ్ మంత్రిని కలిసి కల్లుగీత కార్మిక సంఘం నేతలు

చిక్కడపల్లి, నవంబరు 15, ప్రభాతవార్త : కేరళ ఎక్సైజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎంబి.రాజేశ్‌ను తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎం.వి.రమణ కలిశారు. వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గ్రామీణ ఉపాధి హామీ చట్టం అమలు-సవాళ్ళు అనే అంశంపై జరిగిన సెమినార్‌లో ముఖ్యఅతిథిగా రాజేష్ పాల్గొన్న విషయం తెలిసిందే. ఈ కార్యక్రమంలో సంం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వి.వెంకటనర్సయ్య, గౌరవ సలహాదారు మెరుగు సత్యనారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కార్యదర్శి బి.వెంకట్, రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు జి.నాగయ్య, వెంకటరాములు, ఉపాధ్యక్షుడఉ బుర్రి ప్రసాద్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

నిజాం కాలంనాటి రాళ్ల తొలగింపు

అఫ్జల్‌గంజ్, నవంబర్ 15, ప్రభాతవార్త : హైదరాబాద్ మహానగర పాలక సంస్థ అధికారులు, ట్రాఫిక్ పోలీసులు ఆగాపురాలోని హౌజింగ్ బోర్డుకాలనీలో స్థానిక ప్రజలను సంప్రదించకుండా బలవంతంగా నిజాం కాలంనాటి రాళ్లను తొలగించారని కాలనీవాసులు ఆరోపించారు. అప్పటి కాలంలోనే ఈ ప్రాంతంలో ప్రమాదాలు జరుగకుండా రాళ్లను ఏర్పాటు చేశారని తెలిపారు. అయితే కొందరు తెరాస నాయకులు తమపై కక్ష సాధింపులకు పాల్పడి ట్రాఫిక్ పోలీసులను, హైదరాబాద్ మహానగర పాలక సంస్థ, పట్టణ ప్రణాళిక విభాగం అధికారులనుతప్పుదోమ పట్టించి వాటిని తొలగించారని ఆవేదన వ్యక్తం చేశారు. తెరాస నాయకులకు ఓట్లు అవసరంలేదా స్థానిక ప్రజలు ప్రశ్నించారు. ఇదే కాకుండా కాలనీకి చెందిన ఓ వ్యాపారి అతనికి సంబంధంలేకుండా అనవసరంగా తమ జాన్‌బాగ్ కాలనికి వచ్చి అత్యుత్సాహం ప్రదర్శించడం ఏమిటిని వారు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఈ ప్రాంతంలో ట్రాన్స్‌ఫోర్టులు ఉండడంతో పెద్ద ఎతున్న భారీ వాహనాలు వేళాపాల లేకుండా ప్రవేశిస్తున్నాయ న్నారు. దీంతో కూడా మార్లు ప్రమాదాలు చోటు చేసుకున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయమై తమ కాలనివాసులు అంతా కలిసి కెటిఆర్, హైదరాబాద్ మహానగరపాలకసంస్థ కమీషనర్ లోకేష్‌కుమార్, నగర పోలీసు కమీషనర్ సివి ఆనంద్‌లకు వారిపై ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యోగేష్ గోస్వామి, కువాల్, ప్రమోద్, ఇందిరా జైప్, మొహమ్మద్ అస్లాం, ఫైజాన్, మొహమ్మద్ హుస్సేన్, సయ్యద్ఇబ్రహీమ్, ఐజాజ్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్ల డిమాండ్లను తక్షణమే అమలు చేయాలి
- యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి ఆర్.మల్లేష్

సైఫాబాద్, నవంబరు 15, ప్రభాతవార్త : నగరంలో కేవలం శ్రమశక్తిపై ఆధారపడి జీవిస్తున్న ఆటో కార్మికుల డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ఆటో రిక్షా డ్రైవర్స్ యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి ఆర్.మల్లేష్ హెచ్చరించారు. ఈ మేరకు మంగళవారం నగర ట్రాఫిక్ పోలీస్ ఉన్నతాధికారి రంగనాథ్‌తో చర్చించడం జరిగిందన్నారు. తక్షణమే ఆటోచార్జీలను పెరిగిన ధరలకు అనుగుణంగా పెంచాలని, ప్రతి బస్టాండ్ ప్రక్కనే ఆటో స్టాండ్ ఏర్పాటు చేయాలని, జిబ్రాలైన్స్ స్పష్టంగా కనిపించే విధంగా ఉంచాలని, అకారణంగా ఆటోలపై చలానాలు వేయడం మానుకోవాలని, డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డ ఆటోలను తక్షణమే విడుదల చేయాలని, ఫైనాన్స్‌ర్ల దోపిడీని అరికట్టాలని, ఆటోలకు క్లియిర్ చేయడానికి వెళ్ళినప్పుడు వసూలు చేస్తున్న 10 వేల దోపిడిని నిరోధించాలని, ఆర్టీఎ, ట్రాఫీక్ పోలీసుల వేధింపులను తక్షణమే అరికట్టాలని, మలక్‌పేట ఆర్టీఎ అధికారి సకాలంలో విధులకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. పైడిమాండ్లపై రంగనాథ్‌కు వివరించడం జరిగిందని తెలిపారు.

'పాడనా తెనుగు పాట' పేరుతో సుశీల గీతాల సంగీత విభావరి

చిక్కడపల్లి : తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, శ్రీరామ సాంస్కృతిక సంస్థ అధినేత గోర్తి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో 'కలైమామణి', రఘుపతి వెంకయ్య అవార్డుగ్రహీత, గానకోకిల, పద్మభూషణ్ పి.సుశీల జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని 'పాడనా తెనుగు పాట' పేరుతో సుశీల గీతాల సంగీత విభావరి కార్యక్రమం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎస్‌బఐ డీజీఎం, ప్రముఖ సాహితీవేత్త గరికపాటి వెంకట్, త్యాగరాయ గానసభ అధ్యక్షుడు కళావిఎస్.జనార్దనమూర్తి హాజరై మెలోడి క్వీన్, నంది అవార్డుగ్రహీత, సురేఖామూర్తి, శ్రావ్య స్వరరంజని, శశికళాస్వామిలతో పాటు గాయనీ గాయకులను సత్కరించి అభినందించారు.

18న ఎగ్జిబిషన్‌మైదానంలో మెగా ఉచిత జాబ్‌మేళా

బేగంబజార్, నవంబర్ 15, ప్రభాతవార్త : భాగ్యనగర్ అయ్యప్ప సేవా సమితి (బాస్), ప్రజెంట్ జెన్ సోసైటి సరోజినా యుడు వనితా మహావిద్యాలయల సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 18న నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలోని ఆడిటోరి యంలో నిర్వహిస్తున్నామని బాస్ అధ్యక్షులు క్యాతం రాధాకృష్ణ, ప్రధాన కార్యదర్శి ఇ.విజయ్‌బాస్కర్, కోశాధికారి మేడిశెట్టి రాకేష్‌లు పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం ఉస్మాన్ గంజ్‌లోని సంస్థ కార్యాలయంలో ఉచిత మెగా జాబ్‌మేళా బ్రోచర్ల ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఈనెల 18న ఉదయం 9గంటల నుంచి సాయంత్రం4గంటల వరకు నాంపల్లి ఎగ్జిబిషన్‌మైదానంలోని కళాశాలకు చెందిన ఆడిటోరియంలో ఈ జాబ్‌మేళా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ మేళాలో నగరానికి చెందిన పేరొందిన ఎజెన్సీ కంపెనీలకు చెందిన హెచ్.ఆర్.లు పాల్గొన్ని ఇంటర్వ్యూలు నిర్వహిస్తారన్నారు. ఈ జాబ్‌మేళాలో ఎస్.ఎస్.సి, ఇంటర్, డిగ్రీ, బిటెక్, ఎంటెక్, ఎంబిఎ, ఎంసిఏ, ఫార్మా చదివిన విద్యార్థులు ఉత్తీర్ణులైన వారు పాల్గొన్న వచ్చని తెలిపారు.మేళాకు హాజరయ్యే అభ్యర్థులు ఐదు సెట్ల రెజ్యూమ్‌ను తమ వెంట తీసుకురావాలని సూచించారు. ఈకార్యక్రమానికి ఉమెన్స్ వింగ్ డిఐజి బి.సుమతి ముఖ్యఅతిథిగా హాజరై జాబ్‌మేళాను ప్రారంభిస్తారన్నారు. నగరానికి చెందిన విద్యార్థినీ,విద్యార్థులు,ఈమెగా జాబ్‌మేళా సద్వినియోగం చేసుకుని మంచి ఉద్యోగ, ఉజ్వల భవిష్యత్‌కుబాటలు వేసుకోవాలనివారు కోరారు. ఈ కార్యక్రమంలో బాస్‌ప్రతినిధులు అనిల్‌నాయర్, పి.చందర్, రాంమోహన్‌రాజు, ఎన్.నర్సింగ్‌రావు, మధు, రమేష్ పాల్గొన్నారు.

బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న కె.రాధాకృష్ణ, ఎం.రాకేష్

ముగిసిన వికెఆర్ఎస్ క్రికెట్ టోర్నమెంట్
విజేతగా నిలిచిన తెలంగాణ రాజ్‌పుత్ జట్టు

హైదరాబాద్, నవంబర్ 15, ప్రభాతవార్త : వీర్ క్షత్రియ రాజ్‌పుత్ సమితి (వికెఆర్ఎస్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్‌టోర్నీ ముగిసింది. ఈనెల 11నుంచి 13వరకు నిర్వహించిన టోర్నీలో మొత్తం 10జట్లు పాల్గొనగా కర్ణాటకలోని వివిధ జిల్లాల నుంచి 3జట్లు పాల్గొన్నాయి. ఫైనల్ మ్యాచ్ తెలంగాణ రాజ్‌పుత్ వర్సెస్ బుద్‌సింగ్ ఎలెవెన్ జట్లమధ్య పోటీ జరగగా తెలంగాణ రాజ్‌పుత్ విజేగా నిలిచారు. టోర్నీలో గెలుపొందిన విజేత జట్టుకు 50వేలు, రన్నరప్‌కు 25వేల నగదును అందజేశారు. వివిధ రాష్ట్రాల రాజ్‌పుత్ సంఘాల ప్రతినిధులులతోపాటు పాల్గొ న్నారు. టోర్నీని విజయవంతం చేసిన ప్రతిఒక్కరికీ మహారాణా ప్రతాప్ సేవా కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు ఠాకూర్ విజయ్ దినేష్ సింగ్ కృతజ్ఞతలు తెలిపారు.

రాజాసింగ్‌ను సన్మానిస్తున్న రాకేష్‌జైస్వాల్

ఎమ్మెల్యే రాజాసింగ్‌కు సన్మానం

బేగంబజార్, నవంబర్ 15, ప్రభాతవార్త : ప్రజల అండ,దండలు ఉన్నతవరకు ఎవరు ఏమి చేయలేరని గోషామహల్ నియోజకవర్గం బిజెపి శాసన సభ్యులు టి.రాజాసింగ్ అన్నారు. జాంబాగ్ డివిజన్ బిజెపి కార్పొరేటర్ రాకేష్‌జైస్వాల్ ఆద్వర్యంలో గౌలిగూడ సిబిఎస్ సమీపం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాజాసింగ్‌ను శాలువ కప్పి, గదను అందచేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు శైలేందర్‌యాదవ్, రాజుయాదవ్, రామకృష్ణ, రేణుక, రఘు, కల్పన, రంజిత, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ కళాశాలలు ప్రారంభించడం అభినందనీయం
- ఎర్రోళ్ల శ్రీనివాస్

కేసిఆర్‌కు అభినందనలు తెలుపుతున్న మెడికల్ చైర్మన్ డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్

కంటోన్మెంట్, నవంబర్ 15, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలో ఒకే రోజు 8 ప్రభుత్వ వైద్య కళాశాలలు నెలకోల్పడం అభినందనీయమని తెలంగాణ రాష్ట్ర ఎం.ఎస్.ఐడి.చైర్మన్ డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్ తెలిపారు. వైద్య రంగంలో రాష్ట్ర ప్రజలకు మరిన్ని సేవలు అందించేందుకు ముఖ్య మంత్రి కేసిఆర్ 8 మెడికల్ కళాశాలలను ప్రారంభించినందుకు సంతోషం వ్యక్తం చేస్తూ మంగళవారం మెడికల్ చైర్మన్ డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్ ముఖ్య మంత్రి కేసిఆర్, ఆరోగ్య శాఖ మంత్రి హరిశ్‌రావ్, మంత్రులు వేముల ప్రశాంత్ రెడ్డి, పువ్వాడ అజయ్‌కుమార్‌లకు అభినందనలు తెలియజేశారు.

పనులను ప్రారంభిస్తున్న దానం నాగేందర్, మహాలక్ష్మీరామన్‌గౌడ్

మంచినీటి పైప్ లైన్ పనులు ప్రారంభం

హైదరాబాద్, నవంబరు 15, ప్రభాతవార్త : హిమాయత్‌నగర్ డివిజన్‌లో మంచినీటి పైప్‌లైన్‌లను కైరతాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే దానం నాగేందర్, డివిజన్ కార్పొరేటర్ దానం నాగేందర్ మంగళవారం ప్రారంబించారు. డివిజన్‌లోని హరివిహార్ కాలనీ,, విఠల్‌వాడి, కింగ్‌కోఠిలో వారు పనులు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్త పైప్‌లైన్‌ల ద్వారా మంచినీటి సమస్య పరిష్కారమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నర్సింగ్‌గౌడ్, రామస్వామి, మహేష్, గోపి, శివా, శేఖర్, మల్లేష్, జాకీ,జైస్వాల్ పాల్గొన్నారు.

మంచినీటి సమస్య పరిష్కరిస్తాం
- ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

స్థానికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలేరు

హైదరాబాద్, నవంబరు 15, ప్రభాతవార్త : గోల్నాక డివిజన్‌లోని లంక, కమలానగర్, అశోకానగర్, జిందానగర్, తదితర ప్రాంతాల్లో మంచినీటి సరఫరాలో కలుషితనీటిని అరికట్టాలని, లో-ప్రషర్ లేకుండా చూడాలని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ వాటర్ వర్క్స్ అధికారులకు సూచించారు. ఈ మేరకు మంగళవారం స్థానిక ప్రజలు ఫిర్యాదు చేయడంతో ఎమ్మెల్యే స్పందించి వాటర్ వర్క్స్ అధికారులు రోహిత్, అజ్వాక్‌లతో మాట్లాడి వీలైనంత త్వరగా సమస్యను పరిష్కారించాలని కోరారు.

నియోజకవర్గం సమగ్రాభివృద్ధికి నిరంతర కృషి
- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

పనులను ప్రారంభిస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

సికింద్రాబాద్, నవంవర్ 15, ప్రభాతవార్త : ప్రజల అవసరాలను గుర్తించి వారు ఎదుర్కొంటు న్న సమస్యలను ప రిష్క రించడాని కి కృషి చేస్తున్నట్లు రా ష్ట్ర పశుసంవర్ధక, మ త్స్య, పాడి పరిశ్ర మల అభివృద్ధి, సిని మాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీ నివాస్ యాదవ్ తెలిపారు. సనత్‌నగర్ నియోజకవర్గం పరిధిలోని బన్సీలాల్‌పేట్ డివిజన్ పద్మారావునగర్ రూ.3.69 కోట్ల రూపాయల విలువైన పలు అభివృద్ధి పనులను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడు జరగని అభివృద్ధి 8 సంవత్సరాలలో నియోజకవర్గం పరిధిలో చేయడం జరిగిందన్నారు. అనేక సమస్యల పరిష్కారించినట్లు చెప్పారు. కోట్లాది రూపాయల ఖర్చుతో ప్రజలకు మౌళిక వసతులు, సదుపాయాలను కల్పించినట్లు తెలిపారు. డ్రైనేజీ, తాగునీరు వంటి సమస్యలలు లేకుండా పూర్తిస్థాయిలో చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. ఈ కార్యాక్రమంలో కార్పొరేటర్ హేమలత, పద్మారావునగర్ టీఆర్ఎస్ ఇంచార్జి గుర్రం పవన్‌కుమార్ గౌడ్, జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, డీసీ ముకుందరెడ్డి, ఈఈ సుదర్శన్ జలమండలి జీఎం రమణారెడ్డి, టౌన్‌ప్లానింగ్ ఏసీపీ క్రిస్టోఫర్, శానిటరి డీఈ శ్రీనివాస్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా అఖిల భారత సహకార వారోత్సవాలు

యూసుఫ్‌గూడ, నవంబర్ 15, ప్రభాతవార్త : మోతీనగర్ కోపరేటివ్ హౌసింగ్ సొసైటీ కార్యాలయంలో 69వ అఖిల భారత సహకార వారోత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ ఉత్సవా లను నవంబర్ 20వ తేదీవరకు జరుపు కోవడం జరుగు తుందని అసిస్టెంట్ రిజిస్ట్రార్, అమీర్‌పేట్ మండల్ ఇన్‌ఛార్జ్ ఎమ్‌డీ యూసుఫ్ అలి అన్నారు. ఈ సందర్భంగా సహకార సంఘాల జెండాను ఆవిష్కరించారు. వారం రోజుల పాటు కోపరేటివ్ సహకార సంఘాల వాటి ప్రాముఖ్యతలను ప్రతిరోజు వివరించటం జరుగుతుందని తెలి పారు. అదేవిధంగా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల నుంచి కోపరేటివ్ సొసై టీలకు సంబందించిన సలహాలు సూచనలను సమన్వయంతో అభివృ ద్ధిపథంలో తీసుకెవెళ్లేలా కృషి చేయటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ ఇన్‌స్పెక్టర్ అమ్‌జద్ పాషా, మోతీనగర్ కోపరేటివ్ హౌ సింగ్ సొసైటీ కార్యదర్శి రామకృష్ణ, వెంకటేశ్వరరావు, కంచర్ల శ్రీనివా సరావు తదితరులు పాల్గొన్నారు.

నగరంలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న మోడల్స్‌తో పాటు సినీ నటి మన్నారా చోప్రా

18 నుంచి 20వరకు 'పంచగవ్య మహాసమ్మేళనం'

పంచగవ్య విశ్వవిద్యాలయ అధ్యక్షులు ఆచార్య నిరంజన్ కుమార్ వర్మ

ఆహ్వానపత్రికను ఆవిష్కరిస్తున్న నిరంజన్ వర్మ, మురళీధర్‌రావు, ఇందుమతి, సుదర్శన్‌సింగ్, జిగ్నేష్‌దోషి

హైదరాబాద్, నవంబర్ 15, ప్రభాతవార్త : పంచగవ్య డాక్టర్స్ అసోసియేషన్, పం చగవ్య విద్యాపీఠం సంయు క్తాధ్వర్యంలో నగర శివారు చెగూరు మార్గ్ లోని కాన్హాశాంతి వనం లో ఈనెల 18నుంచి 20వతేదీ వరకు పం చగవ్య మహాసమ్మేళ నం నిర్వహిస్తున్నట్లు తమిళనాడు, కాంచీపురం పంచగవ్య వి శ్వవిద్యాలయ అధ్యక్షులు ఆచార్య నిరంజన్ కుమార్ వర్మ తెలిపారు. మం గళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో వేడుకలకు సంబంధించిన ఆహ్వాన పత్రికను పంగవ్య వి ద్యాపీ టం తెలంగాణ, ఏపీ రాష్ట్రాల అధ్యక్షులు ఆచార్య లక్కరాజు మురళీధ ర్‌రావు, అఖిలభారతీయ గౌసేవా ఫౌండేషన్ అధ్యక్షులు బాలకృష్ణ, డాక్టర్ సుదర్శన్‌సింగ్, ఇందుమతి, జిగ్నిష్‌దోషి, చంద్రస్వామిలతో కలిసి ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆచార్య నిరంజన్ కుమార్ వర్మ మాట్లాడుతూ ఆవు పంచితము, పేడ, పాలు, పెరుగు, వెన్న, నెయ్యిలో అత్యంత విలువైన ఔషదగుణాలున్నాయని శాస్త్రీయంగా నిరూపితమైందన్నారు. గోవును భారతదేశంలో తల్లితో సమానంగా పూజిస్తారని, హైందవ సంస్కృతి బోదించిన మార్గం ప్రపంచానికే మార్గదర్శకంగా నిలిచిందన్నారు. గో మాంస భక్షన శాస్త్రీయంగా ప్రమాదకరమని, అనేక టాక్సిన్స్ అందులో ఉంటాయని వాటిని సేవించిన వారికి భయంకరమైన జబ్బులు సంబవిస్తా యన్నారు. కావున మానవాలికి మేలు చేసే గోవును రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ మహాసమ్మేళనానికి మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌తో పాటు ప్రముఖులను ఆహ్వానించనట్లు పేర్కొన్నారు.

నవంబర్ చివరివారంలో క్రైస్తవుల ఛలో హైదరాబాద్

చిక్కడపల్లి, నవంబరు 15, ప్రభాతవార్త : రాష్ట్రంలో క్రైస్తవులకు సంబంధించిన సమస్యల పరిష్కారం కోసం ఈ నెల చివరి వారంలో లక్ష మందితో ఛలో హైదరాబాద్ ఆందోళన చేపట్టాలని తెలంగాణ యునైటెడ్ క్రిస్టియన్ అండ్ పాస్టర్స్ అసొసియేషన్ పిలుపునిచ్చింది. బాప్టిస్ట్ చర్చ్‌లో అసొసియేషన్ ప్రధాన కార్యదర్శి గోనె సాల్మన్‌రాజ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో అధ్యక్షుడు విజేహెచ్ఎస్ నెల్సన్, ఉపాధ్యక్షులు పి.మెన్నోజోయల్, బెన్నోయి రిచర్డ్, బిషప్ తిమోతి, అనీల్‌కుమూర్, జయకుమార్, సురేశ్ మనోహర్, ప్రమోద్ విల్సన్ తదితరులు పాల్గొన్నారు.

హరితహారం బిల్లులు చెల్లించండి

సమావేశంలో డిసి, కార్పొరేటర్లు

అల్వాల్, నవంబరు 15 ప్రభాతవార్త: పెండింగ్‌లో ఉన్న హరితహారం బిల్లులు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎస్‌హెచ్‌జి ప్రతినిధులు డిసికి విన్నవించారు. మంగళవారం కార్పొరేటర్లు శాంతి శ్రీనివాస్‌రెడ్డి సబిత అనీల్ కిషోర్‌లుతో కలిసి డిసి నాగమణి హరితహారంపై చర్చించడం జరిగింది. గత హరితహారం సందర్భంగా అందించిన మొక్కలకు సంబంధించి ప్రభుత్వం నుంచి ఇప్పటికి బిల్లులు రాలేదని ఎస్‌హెచ్‌జి సభ్యులు సమావేశం దృష్టికి తెచ్చారు. నాటిన మొక్కలను సంరక్షించడంలో కాలనీ బస్తీ సంక్షేమ సంఘాలు పెద్దగా ప్రాధాన్యత ఇవ్వలేదని వివరించారు. వందలాది మొక్కలను కాలనీలులో పీకేశారని తెలిపారు. ప్రజా సహకారం లేనిదే తాము ఏమి చేయగలుగుతామని వారు పేర్కొన్నారు. మొక్కలు సంరక్షణ కరువైన నేపథ్యంలో తాము తీవ్రంగా నష్ట పోయే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులు చెల్లించిన తరువాత మొక్కలు నాటే విధంగా చర్యలు తీసుకుంటామని గ్రూపు సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఓ మధుమోహన్ ఉద్యానవన శాఖ అధికారులు నవీన్‌కుమార్ భాస్కర్ గ్రూపు సభ్యులు జ్యోతి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు ఎల్లప్పుడు సుఖ సంతోషాలతో జీవించాలి : కొంతం దీపిక

క్లాక్‌టవర్ నాగదేవత ఆలయంలో పూజలు చేస్తున్న ఆలయంలో కార్పొరేటర్ కొంతం దీపిక తదితరులు

కంటోన్మెంట్, నవంబర్ 15 ప్రభాతవార్త: ప్రజలు ఎల్లప్పుడు సుఖసంతోషాలతో ఆరోగ్యంగా జీవించాలని మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక తెలిపారు. కార్తీక మాసాన్ని పురస్కరించుకొని మంగళవారం సికింద్రాబాద్ క్లాక్‌టవర్ వద్ద ఉన్న నాగదేవత, మానసా దేవీ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదే విధంగా శివాజీ నగర్‌లోని శివాలయంలో, రెజిమెంటల్ బజార్‌లోని జూలేశ్వరీ మాతా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు, పుసుపు, కుంకుమలను అందజేశారు.

కాలనీలు, బస్తీలలో మాజీ కార్పొరేటర్ పర్యటన

స్థానికులతో మాట్లాడుతున్న మాజీ కార్పొరేటర్ సురేష్‌రెడ్డి

జీడిమెట్ల, నవంబర్15 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్‌నగర్ డివిజన్ పరిధిలోని కాలనీలు,బస్తీలలో మంగళవారం మాజీ కార్పొరేటర్ సురేష్‌రెడ్డి పర్యటించి స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గంపల బస్తీ, పోచమ్మగుడి వెనుక ప్రదేశంలో సుమారు రూ.87లక్షలతో నిర్మించబోయే రోడ్డు పనులపై సురేష్‌రెడ్డి స్థానికులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌ఎస్ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

చోరీలకు పాల్పడుతున్న ఇద్దరి వ్యక్తుల అరెస్టు

కంటోన్మెంట్, నవంబర్ 15 ప్రభాతవార్త: చోరీలకు పాల్పడుతున్న ఇద్దరు నిందుతులను బేగంపేట్ పోలీసులు అరెస్టు చేసి మంగళవారం రిమాండ్‌కు తరలించారు. ఇన్‌స్పెక్టర్ రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం రసూల్‌పురాకు చెందిన గుర్రాల నరేశ్ కుమార్ 30,బోరబండకు చెందిన సయ్యద్ ఇబ్రహీం అనే ఇద్దరు వ్యక్తులు బోయిన్‌పల్లిలోని వివిధ ప్రాంతాల్లో దొంగతనాలకు పాల్పడ్డారు. నిందితుల నుంచి ఒక ప్యాసింజర్ ఆటో, 400 రూపాయలను స్వాధీనం చేసుకొని నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు సిఐ రవికుమార్ తెలిపారు.

కృష్ణ మరణం చిత్రసీమకు తీరనిలోటు : ప్రభుత్వవిప్ గాంధీ

కృష్ణ పార్థివదేహం వద్ద శ్రద్ధాంజలి ఘటిస్తున్న ప్రభుత్వవిప్ గాంధీ

కెపిహెచ్‌బి కాలనీ, నవంబర్ 15, ప్రభాతవార్త : సూపర్‌స్టార్ కృష్ణ మరణం తెలుగు చిత్ర పరిశ్రమకు తీరనిలోటని ప్రభుత్వవిప్ అరికెపూడి గాంధీ పేర్కొన్నారు. మంచి మనసున్న మనిషి, ప్రముఖ నటుడు, నిర్మాత, పద్మాలయా స్టూడియో అధినేత, మాజీ ఎంపి, పద్మభూషణ్ కృష్ణ పార్థివదేహం వద్ద ప్రభుత్వవిప్ అరికెపూడి గాంధీ పుష్పగుచ్చం ఉంచి శ్రద్ధాంజలి ఘటించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియచేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణలేనిలోటు తెలుగు సినీ పరిశ్రమకు తీరనిలోటు అని 350కిపైగా సినిమాలలో నటించిన అగ్రశ్రేణి నటుడు, తెలుగు సినిమా పరిశ్రమలో అనేక ప్రయోగాలతో నూతన ఒరవడిని సృష్టించారని పేర్కొన్నారు. తెలుగు సినిమా పరిశ్రమకు 50ఏండ్ల పాటు సేవలు అందించారనీ తెలుగు సినిమా ప్రేక్షకుల మదిలో చిరస్థాయిగా నిలిచిన బుర్రిపాలెం బుల్లోడు, అల్లూరి సీతారామరాజు, కౌబాయ్, జేమ్స్‌బాండ్‌గా తెలుగు అభిమానుల హృదయాలలో స్థానం సంపాదించుకున్నారని అన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృత దేహం లభ్యం

చార్మినార్, నవంబరు 15 ప్రభాతవార్త : తీవ్ర గాయాలతో ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గుర్తు తెలియని ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన చార్మినార్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్ఐ విజయ్ కుమార్‌కథనం ప్రకారం.. కుడా స్టేడియం సమీప ంలోని పోలీస్ సివిఎస్‌కు ఆనుకుని ఉన్న ఫుట్ ఫాత్‌పై గుర్తు తెలియని (46) ఓ వ్యక్తి కుడి చేతికి, తలకు గాయాలు కావటంతో అపస్మారక స్థితిలో పడి ఉన్నాడు.సమాచారం అందుకున్న చార్మినార్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని గుర్తుతెలియని వ్యక్తిని చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు.కాగా ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు.అతని శరీరంపై మెరూన్ కలర్ షర్టు,నలుపు రంగు ప్యాంట్ ఉన్నాయి.మృత దేహాన్ని ఉస్మానియా మార్చురీలో భద్రపరిచారు.ఈ కేసును చార్మినార్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

గాజులరామారంలో అక్రమ నిర్మాణాలు తొలగింపు

జీడిమెట్ల, నవంబర్ 15 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ పరిధి గాజులరామారం గ్రామంలోని ప్రభుత్వ భూమిలో నిర్మించిన అక్రమ నిర్మాణాలను మంగళవారం రెవెన్యూ అధికారులు కూల్చివేశారు. సర్వే నెంబర్ 342/1 ప్రభుత్వ భూమిలోని 3 అక్రమ గదులను, సర్వే నెంబర్ 329/1 ప్రభుత్వ భూమిలోని 25 అక్రమ గుడిసెలను అధికారులు తొలగించారు. ప్రభుత్వ భూములను ఆక్రమించినా, అక్రమంగా నిర్మాణాలు చేపట్టినా వాటిని కూల్చివేయడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

సిసిరోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి

నిధులు మంజూరు చేయాలని వినతిపత్రం అందజేస్తున్న కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్

కెపిహెచ్‌బి కాలనీ, నవంబర్ 15, ప్రభాతవార్త : శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న సిసి రోడ్ల నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ జనల్ కమీషనర్ మమతకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. డివిజన్ పరిధిలో చాలాచోట్ల సీసీ రోడ్ల నిర్మాణం కోసం గతంలో ప్రణాళికలు తయారు చేయడం జరిగిందని అయితే పెండింగ్‌లో ఉన్న సిసిరోడ్డు పనులకు వెంటనే నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభించాలని కోరారు.

హోటల్ యజమానికి మూడు రోజుల జైలు

యాకుత్‌పుర, నవంబరు 15 ప్రభాతవార్త : నిబంధనలు అతిక్రమించి వ్యాపారాన్ని నిర్వహిస్తున్న ఓ హోటల్ యజమానికి కోర్టు మూడు రోజులు శిక్ష విధించిందని డబీర్‌పుర పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కోటీశ్వరరావు తెలిపారు.డబీర్‌పుర పోలీస్ స్టేషన్ పరిధిలోని డబీర్‌పురలో పాతబస్తీకి చెందిన మీర్ గాఫర్ అలీ నిబంధనలకు విరుద్ధంగా రాత్రి వేళలో హోటల్‌నుతెరచి హోటల్‌ను నడుపుతున్నాడు.అలీ కేఫ్ హోటల్ యజమానిని కోర్టులో హాజరు పరచగా సిక్స్ ఎస్‌పిఎల్ ఎంఎం కోర్టు న్యాయమూర్తి ఎస్.లక్ష్మణరావు హోటల్ యజమాని మీర్ గాఫర్ అలీకి మూడు రోజులు సాధారణ రిమాండ్ విధించారని ఇన్‌స్పెక్టర్ కోటీశ్వరరావు తెలియజేశారు. వ్యాపారులు ప్రభుత్వ నిబంధనలు ప్రకారం నిర్ణీత సమయంలో హోటళ్లను మూసి వేయాలని ఆయన కోరారు.

సివరైజ్ పైప్‌లైన్ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

బోరబండ సైట్2లో సివరైజ్ పైప్‌లైన్ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్

యూసుఫ్‌గూడ, నవంబర్ 15, ప్రభాత వార్త : ప్రజలకిచ్చిన వాగ్దానాలను నెరవేర్చటంలో టీఆర్‌ఎస్ ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని హైదరాబాద్ జిల్లా టీఆర్‌ఎస్ అధ్యక్షులు, జూబ్లీహిల్స్ శాస నసభ్యులు ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అన్నారు. మంగళవారం బోరబండ సైట్2 కాలనీలో రూ.16.5 లక్షల వ్యయంతో శివరేజ్ పైప్‌లైన్ పనులకు, స్వరాజ్‌నగర్‌లో రూ.5 లక్షలతో శివరేజ్ పైప్‌లైన్ పనులకు, యూసుఫ్‌గూడ ఎల్ఎన్‌నగర్‌లో రూ.10లక్షల వ్యయంతో మంచి నీటి పైప్‌లైన్ పనులకు రూ.13 లక్షల వ్యయంతో శివరేజ్ పైప్‌లైన్ పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఎప్పటికప్పుడు పాదయాత్రలు నిర్వహించి సమస్యలు గుర్తించటం జరుగుతుందన్నారు. తమ దృష్టికి వచ్చిన సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరిస్తున్నా మన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని తాము అన్నివేలల అందుబాటులో ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ మేనేజర్ శ్యామ్, డివిజన్ టీఆర్‌ఎస్ అధ్యక్షులు కృష్ణమోహన్, డివిజన్ కోఆర్డినేటర్ విజయసింహా, డివిజన్ ఇన్‌చార్జ్ శిరాజ్, జి.లక్ష్మణ్‌గౌడ్, శివకుమార్ గుప్తా, బాబురావు, దేవమణి, కవిత, పద్మ, సరళ తదితరులు పాల్గొన్నారు.

16 నుంచి అయ్యప్పస్వాములకు భిక్ష కోసం ఏర్పాట్లు

యూసుఫ్‌గూడ, నవంబర్ 15, ప్రభాతవార్త : వెంగళ్‌రావునగర్ శ్రీ వీరాంజనేయ భవాని శంకర అయ్యప్పస్వామి సాయిబాబ దేవాలయంలో ఈ నెల 16 నుంచి అయ్యప్ప స్వాములకు అన్నదానం (బిక్ష) ఏర్పాటు చేస్తున్నట్లు ఆలయ చైర్మన్ చిన్నరమేష్ అన్నారు. 16వ తేదీ నుంచి జనవరి 5వ తేదీ వరకు ప్రతి రోజు అయ్యప్పస్వాములకు అన్నదానంతో పాటు సాయంత్రం అల్పాహారం కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. అదేవిధంగా 25వ తేదీన మండల పూజ, 26న గజారోహణం ఉంటుందని పేర్కొన్నారు.

బోరబండ సైట్2లో.. బోరబండ ఎన్ఆర్ఆర్‌పురం సైట్2లోని హరిహర పుత్ర అయ్యప్పస్వామి దేవాలయంలో ఈ నెల 16వ తేదీ నుంచి డిసెంబర్ 31వ తేదీ వరకు అయ్యప్ప స్వాములకు నిత్య అన్నప్రసాద కార్యక్రమాలను అందజేస్తున్నట్లు ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు జి.లక్ష్మణ్‌గౌడ్ తెలిపారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే పెద్దఎత్తున అయ్యప్పస్వాముల పూజలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బాలకృష్ణ, కాశీరావు, విజయ్, సత్యనారాయణ, సోమేష్, తివార్, నాగరాజు, రాజాగౌడ్, గోవింద్, శాస్త్రి, నరసింగ్ తదితరులు పాల్గొన్నారు.

21న ఢిల్లీలో మెడికల్ రిప్రజెంటేటివ్స్ 'చలో ఢిల్లీ మార్చ్'

సమావేశంలో మాట్లాడుతున్న సునీల్‌కుమార్

సైఫాబాద్, నవంబరు 15 ప్రభాతవార్త: కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, వైద్య, ఆరోగ్య రంగాలను నిర్లక్ష్యం చేస్తున్నందుకు వ్యతిరేకంగా ఈ నెల 21న చలో ఢిల్లీ పేరిట వేలాది మంది మెడికల్ రిప్రజెంటేటివ్‌ల మార్చ్ నిర్వహిస్తున్నామని తెలంగాణ మెడికల్ అండ్ సెల్స్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ తెలిపింది. ఈ మేరకు మంగళవారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సి.హెచ్.భానుకిరణ్, ఐ.రాజుభట్, సంయుక్త కార్యదర్శి సునీల్‌కుమార్ తదితరులు మాట్లాడుతూ ఎఫ్ఎంఆర్ఎఐ పిలుపు మేరకు జరిగే ఈ మార్చ్‌లో దేశం నలుమూలల నుంచి 20 వేల మంది రిప్రజెంటేటివ్స్ పాల్గొంటారని చెప్పారు. 20వ తేదీ సాయంత్రం న్యూఢిల్లీలో మందుల రంగంలో జరుగుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకించడానికి ప్రజలను చైతన్యవంతం చేయడానికి జాతీయ సదస్సు నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. ఈ సదస్సులో వైద్య ఆరోగ్య రంగంలో పనిచేస్తున్న మేధావులు, సామాజిక స్పృహా కలిగిన వ్యక్తులు పాల్గొంటారన్నారు. మందుల ధరలను తగ్గించాలని, మందులపైన, పరిక రాలైన జిఎస్టీ ఎత్తివేయాలని, ఆరోగ్య రంగానికి కేటాయింపును జిడిపిలో 5 శాతానికి పెంచాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త లేబర్ కోడ్‌లనను రద్దుచేయాలని, సేల్స్ ప్రమోషన్ ఉద్యోగుల కోసం చట్టబద్ధమైన వర్కింగ్ రూల్స్ రూపొందించాలని కోరారు.

కుత్బుల్లాపూర్‌పై బిజెపి జెండా ఎగురవేద్దాం కలిసిరండి

మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలంగౌడ్

చింతల్ డివిజన్ న్యూ ఎల్‌బినగర్‌లో భారతీయ జనతాపార్టీ పార్టీ పతాకావిష్కరణ చేస్తున్న కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలంగౌడ్, ఒబిసి మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజా సదానంద్, సుశాంత్‌గౌడ్ తదితరులు

కుత్బుల్లాపూర్, నవంబరు 15 ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో భారతీయ జనతా పార్టీ విజయం ఖాయమని కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. మంగళవారం చింతల్ డివిజన్ న్యూఎల్‌బి నగర్‌లో పార్టీ పతాకా విష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం డివిజన్లలోని సమస్యలను గాలికొదిలి శిలాఫలకాలకే పరిమితమైందని ఆందోళన వ్యక్తంచేశారు. రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి విఆర్ఎస్ ఇచ్చే రోజు దగ్గరలోనే వుందన్నారు. బస్తీసమస్యల పరిష్కారమే ధ్యేయంగా పార్టీశ్రేణులు ప్రజలతో మమేకం కావాలని సూచించారు. భారతీయ జనతాపార్టీ ఒబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, చింతల్ డివిజన్ నాయకులు రాజా సదానంద్ మాట్లాడుతూ చింతల్ డివిజన్ పరిధిలోని ప్రతి సమస్య పరిష్కారానికి మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలంగౌడ్‌తో కలిసి కృషిచేస్తామని అన్నారు. బిజెపి యువజన విభాగం నాయకులు సుశాంత్‌గౌడ్ మాట్లాడుతూ స్థానిక సమస్యల పరిష్కారానికి, యువత బలోపేతానికి మరింత శ్రద్ధచూపుతామని అన్నారు. సమావేశంలో చింతల్ డివిజన్ బిజెపి అధ్యక్షులు చిలుక సతీష్, నాయకులు అల్లం భరత్‌రెడ్డి, బానుచందర్, బిల్లా, రాజేశ్, చారి, జిత్తేందర్‌రెడ్డి, పాలకుమార్, సాయిరామ్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి,ప్రతాప్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, చింతల్ డివిజన్ భారతీయ జనతాపార్టీ మహిళామోర్చ నాయకురాలు నాగమణి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ఖోఖో టోర్నమెంట్స్‌కు ఏర్పాట్లు సిద్ధం

కంటోన్మెంట్,నవంబర్ 15 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలు మాజీ ఎంపీ అరిగె రామస్వామి ట్రస్ట్ చైర్మన్ మధుసూదన్ ఆధ్వర్యంలో బోయిన్ పల్లిలోని కంటోన్మెంట్ ప్లే గ్రౌండ్‌లో ఖోఖోపోటీలను నిర్వహించనున్నారు. స్పోర్ట్స్ అసోసియేషన్ ప్రతినిధులతో కంటోన్మెంట్ బోర్డుమాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్, ట్రస్ట్ చైర్మన్ అరిగె మధుసూదన్‌లు మంగళవారం క్రీడా మైదానాన్ని పర్యవేక్షించారు.

సమస్యలు తెలుసుకునేందుకు పాదయాత్ర

సబ్దార్‌నగర్‌లో ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు పాదయాత్ర చేస్తున్న కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్

యూసుఫ్‌గూడ, నవంబర్ 15, ప్రభాతవార్త : ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు వివిధ బస్తీలల్లో పాద యాత్రలు నిర్వహించి పూర్తిస్థాయిలో సమస్యలు తెలుసుకోవటం జరుగుతుందని కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్ అన్నారు. మంగళ వారం డివిజన్ పరిధిలోని సబ్దార్ నగర్‌లో ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు పాదయాత్ర నిర్వహించారు. అదేవిధంగా ప్రధాన రహదారిలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న మ్యాన్ హోల్ నిర్మాణ పనులను పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేసేందుకు తగిన విధంగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బస్తీ అధ్యక్షులు హమీద్, ఇస్మాయిల్ పాల్గొన్నారు.

మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న ఇద్దరికి జైలు

కంటోన్మెంట్, నవంబర్ 15 ప్రభాతవార్త: మద్యం సేవించి ద్విచక్రవాహనంపై 2వ సారి దొరికిన ఇద్దరి వ్యక్తులకు జైలు శిక్ష విధించినట్లు మారేడ్‌పల్లి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వై.యాదేందర్ తెలిపారు. అల్వాల్‌కు చెందిన ఎస్.గంగయ్య 52, బొల్లారంకు చెందిన సకల దీప్ 39,అనే ఇద్దరు వ్యక్తులు మద్యం సేవించి ద్విచక్రవాహనంపై వెళ్తున్నారు. జూబ్లీ బస్టేషన్ వద్ద డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తుండగా వీరు ఇద్దరు మద్యం సేవించి 2వ సారి డ్రైవింగ్ చేస్తున్నట్లు తేలడంతో గంగయ్యకు రెండు రోజులు, సకల దీప్ నాలుగు రోజులు జైలు శిక్ష విధించడంతో పాటు 3 వేల 300 రూపాయల జరిమాన విధించినట్లు నాంపల్లిలోని 4వ మెట్రోపాలిటన్ మిజిస్ట్రేట్ ముందు జైలు జైలు శిక్ష విధించినట్లు ట్రాఫిక్ సిఐ యాదేందర్ తెలిపారు.

వార్త CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, M Sai Ram S/o Manchala Jagannath, R/o. 175/A, Ramnagar, Picket, Secunderabad, Hyderabad, Andhra Pradesh-500026; Have Changed My Minor Son's Name From Manchala Mokshith (Aged 9 Yrs) To Manchala Sahil. (Ro.No.39454)

★ I, SHAIK NANNAH, R/o. H.No. 4-14-131, Hasan Nagar, Rajeddranagar-52, T.S, Changed Name as SHAIK NANHE.

★ I, AMINAH, R/o. H.No. Plot No.14, Jamal Banda, Mumtaz Bagh, Barkas, Hyd, T.S. changed my Name as AMEENA HABEEB MAHSAN W/o. IMRAN. (Ro.No.061581)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
అల్వాల్ సర్కిల్ GHMC

సవరణ తేది: 14.11.2022.
GHMC, ఇంజనీరింగ్, అల్వాల్ సర్కిల్ టెండరు ప్రకటన నెం.35/DB/EE/ అల్వాల్ సర్కిల్ /GHMC/2022-23, తేది: 02.11.2022 తేదీన మూడు ప్రముఖ దినపత్రికల యందు ప్రచురింపబడిన ప్రకటనకు ఈ క్రింది విధంగా సవరణ జారీ చేయబడుచున్నది. వ.నెం.1: వివరములు: టెండరు షెడ్యూల్ జారీ తేదీ: ప్రచురింపబడినది: 07.11.2022, చివరదగినది: 15.11.2022. (2) టెండర్ తెరచు తేదీ: ప్రచురింపబడినది: 15.11.2022 చదువబడినది: 18.11.2022. మిగతా అన్ని నియమ నిబంధనలు ఎటువంటి మార్పులు లేకుండా ఉంటాయి. మరిన్ని వివరములకు www.eprocurement.gov.in పై చూడవచ్చును. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, అల్వాల్ సర్కిల్-27, GHMC, సెల్ నెం.8978025473.
DIPR.No.9046-PP/CL/Advt/1/2022-23 తేదీ: 15.11.2022 సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, అల్వాల్ సర్కిల్, GHMC

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
EE -డివిజన్ 15 (SBZ), GHMC GHMC

టిఓ. నం.58/Cir-15/Engg-Div-15/SBZ/GHMC/2022. తేదీ:15.11.2022. పనిపేరు: GHMC సికింద్రాబాద్ జోన్, ముషీరాబాద్ సర్కిల్-15. యందు సివిల్ పనులు. మొత్తం టెండరు వ్యయం రూ. 137.00 లక్షలు. వ.నెం.1 నుండి 7 . ప్రారంభ తేదీ: 16.11.2022న మ.3.00గం.లు. బిడ్ సమర్పణ చివరి తేదీ మరియు సమయం: 23.11.2022న మ.3.00గం.లు. ఎస్.శ్రీనివాస్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, సర్కిల్-15, ముషీరాబాద్, సికింద్రాబాద్ జోన్, GHMC, సెల్ నం. 9704456422.సంబంధిత ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు చిరునామా: డివిజన్-15, SBZ, GHMC, ఆఫీస్, గ్రేవల్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్. మరిన్ని వివరములకు ఇ.ప్రొక్యూర్‌మెంట్ www.tender.telangana.gov.in పై చూడవచ్చును.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, డివిజన్-15, SBZ, GHMC
DIPR.No.9049-PP/CL/Advt/1/2022-23 తేదీ: 15.11.2022

గరికపాటి నర్సింహారావు మహిళలకు క్షమాపణలు చెప్పాలి

ఐద్వా జాతీయ కోశాధికారి ఎస్.పుణ్యవతి

సమావేశంలో ప్రసంగిస్తున్న అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) జాతీయ కోశాధికారి ఎస్.పుణ్యవతి

చిక్కడపల్లి, నవంబరు 15 ప్రభాతవార్త: మహిళలను కించపరుస్తూ మాట్లాడిన గరిక పాటి నర్సింహారావు మహిళలకు బహిరంగ క్షమాపణలు చెప్పాలని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) జాతీయ కోశాధికారి ఎస్.పుణ్యవతి డిమాండ్ చేశారు. మంగళవవారం బాగ్‌లింగంపల్లిలోని వీరనారి ఐలమ్మ ట్రస్ట్ భవనంలో ఐద్వా ఆధ్వర్యంలో బత్తుల హైమావతి అధ్యక్షతన రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. పుణ్యవతి మాట్లాడుతూ గరికపాటి ప్రచనాలతో మహిళలను కించపరుస్తూ మాట్లాడటాన్ని వ్యతిరేకించారు. మహిళల విషయంలో ఈ విధంగా కామెంట్స్ చేయడం చాలా తప్పు అని, అందుకే మహిళలు వారి మేదస్సు వారి పనులు, వారి ఆలోచనలు వీటి గురించి ఆలోచించాలని, ఇటువంటివి వదిలేసి స్త్రీల కట్టు, బొట్టు వారి వ్యక్తిగత విషయాలపై ప్రవచనాలు, కామెంట్స్ చేసే హక్కు గరికపాటికి ఎవరు ఇచ్చారని ప్రశ్నించారు. లైంగిక వేదింపుల నిరోదకచట్టం, అలాగే వర్మ కమిషన్ నివేదికల ప్రకారం గరికపాటి మాట్లాడిన మాటలకు శిక్షార్హులని, వెంటనే మహిళాలోకానికి ఆయన బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. పివోడబ్ల్యు జాతీయ కన్వీనర్ సంధ్య, ఎల్ఐసి అరుణ, పివోడబ్ల్యు ఝాన్సీ, పుష్ప, ఐద్వా రాష్ట్ర నాయకులు కె.నాగలక్ష్మి, ఎం.లక్ష్మమ్మ, పి.రమాదేవి, ఎ.పదమ తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE. RANGA REDDY DISTRICT. AT: HAYATH NAGAR O.S.NO. 316 OF 2022
BETWEEN:
B. Manikanta ...PLAINTIFF
AND
1. The Tahsildar, Abdullapurmet Mandal, R.R.District.
...DEFENDANTS
2.All Concerned
NOTICE
Please take notice that the above case is filed by the Plaintiff to declare him as the legal heirs of Late Bathula Satyanarayana, against you and others defendants and the same stands posted to 25.11.2022 for your appearance either in person or through your counsel on the above said date before Hon'ble Junior Civil Judge R.R.Dist, At: Hayathnagar otherwise the case will be decided as per law. Hence this notice.
SCHEDULE OF PROPERETY
All that part and parcel of House bearing No. 5-88 (Old) New No.6-12, admeasuring 269.5 Sq.Yards or 225.32 Sq.meters, Gramakantam, having plinth area of 200 Sq.Feets, situated at Koheda Village, (privious Hayathnagar Revenue mandal) now Abdullapurmet revenue mandal, R.R. District. Which is more fully described in the suit schedule of property. And entire plot bounded by:- North: 27 wide Road, South: Open Land of Mangali Narayana, East: House of Neighbours, West: 20' wide Road.
// BY ORDER OF THE COURT//
G. MAHATMA
Advocate
Office at: H.No.3-22/B, Gowrelly, Abdullapurmet, Ranga Reddy District.
Cell: 9000139467

IN THE COURT OF THE HON'BLE I ADDL. CHIEF JUDGE, CITY CIVIL COURT, AT : SECUNDERABAD O.S. NO: 106 OF 2016
Between:
S. Laxman Rao ...Plaintiff
And
K.Y. Sadanandam (Died as per LRs) and others ...Defendants
To,
2. Smt. Kasala Chandrakala W/o K.Y. Sadanandam
3. K. Girish Babu, S/o K.Y. Sadanandam
4. K.Sangeetha D/o K.Y.

అభివృద్ధి పనులకు మంత్రి సబితారెడ్డి శ్రీకారం

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి సబితారెడ్డి

సరూర్‌నగర్, నవంబర్ 15 ప్రభాతవార్త: బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని మామిడిపల్లి గ్రామంలో రూ.1.15 కోట్ల నిధులతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి శంకుస్థాపన చేశారు. స్థానిక కార్పొరేటర్ సుక్క శివకుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి గ్రామంలో సిసి రోడ్లు, మంచి నీటి పైప్‌లైన్లు, ప్రభుత్వ పాఠశాల ప్రహరీగోడ, స్మశాన వాటికలో అభివృద్ధి తదితర పనులకు శ్రీకారం చుట్టారు. అదే విధంగా 27వ డివిజన్ నాదర్‌గుల్ లో స్థానిక కార్పొరేటర్ తోట శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాలకు మంత్రి హాజరై అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాల్లో మేయర్ చిగిరింత పారిజాతనర్సింహారెడ్డి, కమీషనర్ కృష్ణమోహన్‌రెడ్డి, నియోజకవర్గ టిఆర్ఎస్ బిసిసెల్ అధ్యక్షుడు నిమ్మల నరేందర్‌గౌడ్, వైష్ణవి గ్రూప్స్ అధినేత ఎడ్ల కృష్ణారెడ్డి, స్థానిక గ్రామస్తులతో పాటు వివిధ డివిజన్ల కార్పొరేటర్లు యాతం పవన్ యాదవ్, సూర్జగంటి అర్జున్, బోయపల్లి దీపిక శేఖర్‌రెడ్డి, రాళ్ళగూడెం సంతోష శ్రీనివాస్‌రెడ్డి, పెద్దబావి శ్రీనివాస్‌రెడ్డి, పెద్దబావి సుదర్శన్‌రెడ్డి, బండారి మనోహర్, కో-ఆప్షన్ సభ్యుడు మర్రి జగన్మోహన్‌రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు పెద్దబావి ఆనంద్ రెడ్డి, లిక్కి కృష్ణారెడ్డి, యెల్చల సుదర్శన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

టిఆర్ఎస్ పార్టీతోనే పేదలకు న్యాయం : ఎమ్మెల్యే బేతి

ఎమ్మెల్యే సమక్షంలో టిఆర్ఎస్‌లో చేరుతున్న చిలుకానగర్ నేతలు

ఉప్పల్, అక్టోబరు 15 ప్రభాతవార్త : టిఆర్ఎస్ పార్టీతోనే పేదలకు న్యాయం జరుగుతుందని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం టిఆర్ఎస్ నేత పిట్టల నరేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో చిలుకానగర్ డివిజన్‌కు చెందిన పలువురు పార్టీ నేతలు టిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గంలో టిఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు తగు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పార్టీ కోసం పనిచేసే వారికి తగు గుర్తింపు ఉంటుందన్నారు. చిలుకానగర్ డివిజన్‌ను మరింత అభివృద్ధి చేసేందుకు తగు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా డివిజన్‌కు చెందిన మారపాక సాయిలు, రామచర్ల బలరామ్, పల్నాటి కిష్టయ్య, జెక్కి నరసింహా, కొంద్ర రాములు, కొంగరి రాంచందర్, మచ్చ ఆరోగ్యం, అంజయ్య, బోల్లపల్లి శ్రీను, కొంద్ర కనకరాజు, నరసింహా, మారపాక నాగయ్య, రాజు తదితరులు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కె.రామారావు, పార్టీ నేతలు వెంకటేశ్వరరెడ్డి, గడ్డం రవికుమార్, సాయిజెన్ శేఖర్, డివిజన్ అధ్యక్షుడు పల్లె నర్సింగ్‌రావు, గుడి మధుసూధన్‌రెడ్డి, ఈరెల్లి రవీందర్‌రెడ్డి, కొంపల్లి రవీందర్ ముదిరాజ్, శనిగరం తిరుమలేష్, వేముల పరమేష్, కొంపల్లి రాజ్‌కుమార్, సీతరాజుయాదవ్, విజయ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

పైప్ లైన్ల నిర్మాణానికి నిధులు కేటాయించాలి : చింతల

అధికారులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ చింతల అరుణ

ఎల్.బి.నగర్, నవంబర్ 15 ప్రభాతవార్త: మంచినీరు డ్రైనేజీ పైప్ లైన్ల నిర్మాణానికి అవసరమైన నిధులు కేటాయించాలని నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ విజ్ఞప్తి చేశారు. నాగోల్ డివిజన్‌లోని రామాంజనేయ కాలనీ, ఆనంద్ నగర్ కాలనీలో భూగర్భ డ్రైనేజీ లైన్లు, వాటర్ పైప్ లైన్ల పరిస్థితిని గురించి జలమండలి జనరల్ మేనేజర్ వినోద్ కుమార్, మేనేజర్ అలేఖ్య రెడ్డితో కలిసి తిరిగి అనేక సమస్యలను మంగళవారం కార్పొరేటర్ వారి దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాలనీలలో వెంటనే భూగర్భ డ్రైనేజీ, వాటర్ లైన్ల పనులకు వెంటనే నిధులు విడుదల చేస్తామని వారు హామీ ఇచ్చినట్లు కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కోశాధికారి చింతల సురేందర్ యాదవ్ పాల్గొన్నారు.

డ్రైనేజీ పనులు త్వరగా పూర్తి చేయాలి : కొత్తపల్లి ఉపేందర్‌రెడ్డి

డ్రైనేజీ పనులను పరిశీలిస్తున్న కొత్తపల్లి ఉపేందర్‌రెడ్డి

నేరెడ్‌మెట్ నవంబర్ 15 ప్రభాతవార్త: మల్కాజిగిరి నియోజకవర్గాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు ఎంతో కృషి చేస్తున్నారని మల్కాజిగిరి సర్కిల్ టిఆర్ఎస్ ఉపాధ్యక్షులు కొత్తపల్లి ఉపేందర్ రెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలోని సప్తగిరి కాలనీలో జరుగుతున్న డ్రైనేజీ పనులను స్థానిక నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం కాలనీలో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. పనులను త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ సృజన, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు దేవేందర్ నాయక్, వర్క్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్ నాయక్, శివ, రాజు, రాజేష్, కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

అవగాహనతోనే డయాబెటీస్ అదుపులో ఉంటుంది

ర్యాలీ నిర్వహిస్తున్న కేర్ ఆసుపత్రి వైద్యులు తదితరులు

మలక్‌పేట,నవంబర్ 15 ప్రభాతవార్త: అవగాహన పెంచుకుంటేనే డయాబెటీస్‌ను అదుపులో ఉంచుకోవచ్చని కేర్‌ఆసుపత్రి హెచ్‌సిఓఓ సయ్యద్ కమ్రాన్ పేర్కొన్నారు. ప్రపంచ డయాబెటిక్ డేను పురస్కరించుకుని చార్మినార్ వద్ద కేర్ ఆధ్వర్యంలో అవగాహనార్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చక్కని జీవనశైలివలన డయాబెటీస్ వంటి రోగాలనుండి ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవచ్చాన్నారు. తరచుగా పరీక్షలు చేయించుకోవడంద్వారా అనారోగ్యాలకు దూరంగా ఉండవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాషాఖాద్రి, ఎపి మాజీ డిజిపి సయ్యద్ అన్వల్‌ఉల్‌హుడా, కార్పొరేటర్ సొహైల్ ఖాద్రి, వైద్యులు సైస్టా హుస్సేని, ఫయాజ్ ఫరిస్తా, అతాఉల్లా, గోవర్ధన్, అమన్ సల్వాన్, అమరీందర్‌సింగ్ పాల్గొన్నారు.

ఉప్పల్‌లో అభివృద్ధి పనులు పరిశీలన : ఎం.రజితరెడ్డి

ఉప్పల్ విజయపురికాలనీలో అభివృద్ధి పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ రజిత పరమేశ్వర్‌రెడ్డి తదితరులు

ఉప్పల్, అక్టోబరు 15 ప్రభాతవార్త : ఉప్పల్ డివిజన్‌లో అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని స్థానిక కార్పొరేటర్ మందముల్ల రజిత పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం డివిజన్ పరిధిలోని విజయపురి కాలనీ,బాలాజీ ఆసుపత్రివద్ద జరుగుతున్న సిసిరోడ్డు, డ్రైనేజీ తదితర పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ డివిజన్ పరిధిలో ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పించడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామన్నారు. పెండింగ్‌లో ఉన్న పనులు వెంటనే పూర్తి చేయాలని సూచించారు. అనంతరం పలు కాలనీలలో పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిఇ నిఖిల్‌రెడ్డి, ఎఇ వసంత, స్థానిక నేతలు ఎం.జగన్‌రెడ్డి, సల్ల ప్రభాకర్‌రెడ్డి, ఖాజా, రామ్ తదితరులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లకు గుర్తింపు కార్డులు : సిఐ మక్బూల్‌జానీ

సెవెన్ సీటర్ ఆటో డ్రైవర్లకు గుర్తింపు కార్డులు అందజేస్తున్న సిఐ మక్బూల్‌జానీ, ఎఐటియుసి నేతలు తదితరులు

ఉప్పల్, అక్టోబరు 15 ప్రభాతవార్త : సెవెన్‌సీటర్ ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ పోలీసులకు సహకరించాలని ఉప్పల్ ట్రాఫిక్ సిఐ మక్బూల్‌జానీ పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఎఐటియుసి సీనియర్ నేత, తెలంగాణ క్యాబ్ డ్రైవర్స్ జెఎసి కో చైర్మన్ టి.రాజశేఖర్‌రెడ్డి అధ్యక్షతన ఉప్పల్ యంగ్‌మెన్ సెవెన్‌సీటర్ అసోసియేషన్, ఎఐటియుసికి అనుబంధసంస్థగా చేరుతున్న సందర్భంగా ఉప్పల్‌లో ఎఐటియుసి జెండా అవిష్కరించారు. అనంతరం ఆటో డ్రైవర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సిఐ మక్బూల్ జానీ, ఎస్ఐ చిరంజీవి, ఏఐటియుసి రాష్ట్రకార్యదర్శి వెంకటేష్‌గౌడ్, ఎఐటియుసి సీనియర్ నేత టి.రాజశేఖర్‌రెడ్డి బి.వెంకటేశం, ఎం.కొండల్‌రెడ్డి, తిరుమలేష్‌గౌడ్, ఉప్పల్ యంగ్‌మెన్ సెవెన్‌సీటర్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్, గౌరవ అధ్యక్షుడు రమేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ట్రాఫిక్ సిఐ మక్బూల్ జానీ, ఎస్ఐ చిరంజీవి మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు రోడ్డు నిబంధనలు పాటిస్తూ ఆరోగ్యం పట్ల కూడా శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ప్రయాణికులను సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరవేస్తూ ఆటో డ్రైవర్లు నిరంతరం తమ వంతు సేవలు అందిస్తున్నారన్నారు. ఆటో డ్రైవర్లు రోడ్డు భద్రతా వారోత్సవాలలో భాగస్వాములు కావాలని సూచించారు. ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్‌గౌడ్ మాట్లాడుతూ పోలీసులు ఆటో డ్రైవర్లకు జరిమానా విధించకుండా చూడాలని, విధి డ్రెస్‌కోడ్ పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా పలువురు ఆటో డ్రైవర్లకు గుర్తింపు కార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు సెవెన్ సీటర్ ఆటో అసోసియేషన్ నేతలు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

హబ్సిగూడలో నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ఉప్పల్, అక్టోబరు 15 ప్రభాతవార్త : హబ్సిగూడ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఎఇ ఎన్.రాంరెడ్డి తెలిపారు. నాచారం హెచ్ ఎంటినగర్ పీడర్ పరిధిలోని హెచ్‌ఎంటినగర్, సరస్వతి నగర్, బాపూజీనగర్, నాచారం ప్రధానరహదారి, సాయిదుర్గ అపార్ట్‌మెంట్ తదితర ప్రాంతాల్లో ఉదయం పదిన్నర గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటలకు విద్యుత్ సరఫరా ప్రజలు ఈ అసౌకర్యాన్ని గమనించాలని సూచించారు.

సీఎం సహాయనిది పేదలకు వరం : మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

లబ్దిదారులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే మంచిరెడ్డి

తుర్కయంజాల్, నవంబర్ 15 ప్రభాతవార్త : ముఖ్యమంత్రి సహాయనిధి వరమని, ఈ పథకంతో నిరుపేదలకు కార్పొరేట్ వైద్య సేవలందుతున్నాయని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. కొహెడ గ్రామానికి చెందిన 8 మంది నిరుపేదలు ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకోవడంతో ఆసుపత్రి బిల్లులు అధికమవడంతో ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో కౌన్సిలర్ సిద్దాల జ్యోతి జంగయ్య, అబ్దుల్లాపూర్‌మెట్ రైతుబంధు కో ఆర్డినేటర్ కందాల బలదేవరెడ్డిలను సంప్రదించగా.. వారు విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. ముఖ్యమంత్రి సహాయనిధి వారికి ఎమ్మెల్యే మంజూరు చేయించారు. ఈ మేరకు లబ్దిదారులు వరద రాములుగౌడ్‌కు రూ. 60 వేలు, బొక్క యాదమ్మకు రూ.50వేల 5 వందలు, హనుమంతుకు రూ. 60వేలు, సానం యాదయ్యకు రూ. 60 వేలు, కందాల రామ్‌రెడ్డికి రూ. 60 వేలు, కందగట్ల శ్రీనివాస్‌రెడ్డికి, జూలు రజితకు రూ. 30 వేలరూపాయల మంజూరైన సదరు చెక్కులను ఎమ్మెల్యే అందించారు. ఈ సందర్భంగా లబ్దిదారులకు సిఎం కెసిఆర్, ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కందాల బిందు రంగారెడ్డి, పల్లపు ఆంజనేయులు, గంగని శ్రీనివాస్, బుడ్డ విజయ్ బాబు, మైలారం మహేందర్, మంజుల, శోభ అమరేందర్ తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికుల పని తీరుపై కమిషనర్ జ్యోతి ఆకస్మిక తనిఖీ

కార్మికులతో మాట్లాడుతున్న కమిషనర్ జ్యోతి తదితరులు

తుర్కయంజాల్, నవంబర్ 15 ప్రభాతవార్త : తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో పారిశుద్ధ్య సిబ్బంది నిర్వహిస్తున్న పనులను కమిషనర్ ఎంఎన్‌ఆర్ జ్యోతి ఆకస్మిక తనిఖీ చేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పురపాలక సంఘ పరిధిలో వార్డులలో పారిశుద్ధ్య సిబ్బంది పనులను పర్యవేక్షించారు. ఇందులో భాగంగా విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన జవాన్‌ను సస్పెండ్ చేసారు. మున్సిపాలిటీ సిబ్బంది ఎవరైనా సరే విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఊరుకునేది లేదని ఆమె హెచ్చరించారు.

త్వరితగతిన బిటి రోడ్డు నిర్మాణం చేయించాలని వినతి

వినతి పత్రం ఇస్తున్న కార్పొరేటర్ తోట శ్రీధర్‌రెడ్డి

సరూర్‌నగర్, నవంబర్ 15 ప్రభాతవార్త: బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లోని నాదర్‌గుల్‌నుండి తుర్కయాంజాల్‌వరకు చేపట్టే రోడ్డు నిర్మాణ పనులకు సంబంధించి టెండర్ల ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయించి రోడ్డు నిర్మాణం చేయించాలని స్థానిక 27వ డివిజన్ కార్పొరేటర్, కార్పొరేషన్ బిజెపి ఫ్లోర్ లీడర్ తోట శ్రీధర్‌రెడ్డి ఆర్‌అండ్‌బి ఎస్ఇకి ఒక వినతిపత్రం సమర్పించారు. అధ్వాన్నంగాఉన్న ఇక్కడి రోడ్డు నిర్మాణానికి సంబంధించి గతంలో టెండర్ల వరకు వచ్చినా కాంట్రాక్టర్ కేసు వేయడం వల్ల జాప్యం జరిగిందనీ అయితే ఇటీవల కోర్టు తీర్పు రోడ్డు నిర్మాణంజరపడానికి అనుకూలంగా వచ్చిందని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో వాహనదారుల ఇబ్బందుల దృష్ట్యా చర్యలు తీసుకొని త్వరితగతిన బిటి రోడ్డు నిర్మాణం చేయించాలని ఆయన కోరారు.

గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా వ్యాసరచన పోటీలు

సరూర్‌నగర్, నవంబర్ 15 ప్రభాతవార్త: బడంగ్‌పేట్ దావూద్ ఖాన్‌గూడలోని రంగారెడ్డి జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నిర్వహిస్తున్న 55వ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా మంగళవారం పాఠకులకు వ్యాస రచన పోటీలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ కప్పాటి పాండు రంగారెడ్డి ఆధ్వర్యంలో పుస్తకం - దాని ఉపయోగాలు అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ గ్రంథాలయాల్లో విజ్ఞానాన్ని అందించే పుస్తకాలతో పాటు దిన, మాస పత్రికలను అందుబాటులో ఉంచడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది యాదయ్య, జైహింద్, మమత, ప్రసన్న, పిలోత్రి, రాజు, విష్ణు, శరత్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో కార్తీక మాస పూజలు

గోపూజ నిర్వహిస్తున్న మహిళలు

సరూర్‌నగర్, నవంబర్ 15 ప్రభాతవార్త: మీర్‌పేట్ కార్పొరేషన్‌లోని శివసాయినగర్ కాలనీ శ్రీ గౌరీ నీలకంఠేశ్వర స్వామి సమేత శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయంలో కార్తీక మాస ప్రత్యేక పూజలు భక్తి శ్రద్ధలతో జరుగుతున్నాయి. ఇందులో భాగంగా సత్యనారాయణస్వామి వ్రతాలు, మహాన్యాస రుద్రాభిషేకం, సుహాసినలచే కుంకుమార్చన, గోపూజ, శివపార్వతుల కళ్యాణం, చండీ హోమం, సహస్ర లింగార్చన తదితర కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా ఆలయ చైర్మన్ కార్తీక దీపోత్సవాన్ని జ్యోతి వెలిగించి ప్రారంభించారు. శ్రీ గాయత్రీ సేవా సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాల్లో ఎంవి కృష్ణారావు, శేషుబాబు, వెంకటరత్నం, శ్రీనివాస్ ప్రసాద్, శివరామ ప్రసాద్, మూర్తి, పలువురు మహిళలు పాల్గొన్నారు.

మునుగోడు విజయంతో టీఆర్ఎస్‌కు తిరుగు లేదు : ఉప్పల

సిఎం కేసీఆర్‌కు పుష్పగుచ్ఛాన్ని అందజేస్తున్న చైర్మన్ ఉప్పల

ఎల్.బి.నగర్,నవంబర్ 15 ప్రభాతవార్త: మునుగోడు ఉప ఎన్నికలలో బీజేపీని ఓడించి, ప్రజల్లో తెలంగాణప్రభుత్వం పట్ల ఆదరణ తగ్గలేదని ముఖ్యమంత్రి కేసీఆర్ మరోసారి నిరూపించారని రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త తెలిపారు. మంగళవారం ప్రగతి భవన్‌లో జరిగిన తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ ముఖ్యుల సమావేశం, రాష్ట్రంలోని పలు మెడికల్ కళాశాలల ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన కార్యక్రమంలో సిఎం కేసీఆర్‌ను శ్రీనివాస్‌గుప్త కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర పర్యాటకాభివృద్ధికి టూరిజం విభాగం చేపడుతున్న కార్యక్రమాలను గురించి ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారని, ఆర్యవైశ్యుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. జాతీయ స్థాయిలో పార్టీ కార్యకలాపాలకు ఆర్య వైశ్యులు అండగా నిలవాలని ఈ సందర్భంగా కేసీఆర్ కోరారు.

డివిజన్‌లో అభివృద్ధి పనులపై పర్యవేక్షణ : కార్పొరేటర్ లచ్చిరెడ్డి

అభివృద్ధి పనులను పర్యవేక్షిస్తున్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి

వనస్థలిపురం, నవంబర్ 15 ప్రభాతవార్త : బియన్‌రెడ్డి నగర్ డివిజన్ పరిధిలో టీచర్స్ కాలనీ ఫేస్ 3 నుండి చైతన్యనగర్ బిడి రెడ్డి గార్డెన్స్ వరకు జరుగుతున్న స్ట్రాం వాటర్ డ్రెయిన్ పనులను డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, ఎస్ఇ అశోక్‌రెడ్డి, ఇఇ రమేష్‌బాబు, డిఇ దామోదర్‌రావుతో కలసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఈ చంద్రశేఖర్‌రెడ్డి, చైతన్య నగర్ కాలనీ అధ్యక్షులు భూపాల్‌రెడ్డి, టీచర్స్ కాలనీ ఫేస్ 3 అధ్యక్షులు సాయిరెడ్డి, డివిజన్ పార్టీ ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం ఆధ్వర్యంలో ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా

వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు, గుడిసెవాసులు

అబ్దుల్లాపూర్‌మెట్, నవంబర్ 15 ప్రభాతవార్త : అబ్దుల్లాపూర్‌మెట్‌మండల కేంద్రంలో తొలగించిన గుడిసెవాసులు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మార్వో కార్యాలయంముందు ధర్నా నిర్వహించి నాయిబ్ తహసీల్దార్‌కి మెమోరాండం అందజేశారు. ఈ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా సిపిఎం కార్యవర్గ సభ్యులు పగడాల యాదయ్య హాజరై మాట్లాడుతూ గుడిసెలు వేసుకొని నివాసముంటున్న నిరుపేదల్ని, రెవెన్యూ అధికారులు, పోలీసు బలగాలతో నిర్బంధంగా నాయకులను అరెస్టు చేసి, మహిళలు అని కూడా చూడకుండా లాఠీఛార్జ్ చేసి గుడిసెలు తొలగించడం సరైందని కాదని, గుడిసెలు తొలగించడానికి స్థానిక ఎమ్మెల్యే ప్రధానకారణమన్నారు. ఎన్నిసార్లు గుడిసెలు తీసిన అన్నిసార్లు గుడిసెలు వేస్తూనే ఉంటామని దానికి అర్హులైన పేదలందరూ సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఏర్పుల నరసింహ, నాయకులు గుండె శివ, కనకయ్య, చిత్రం కృష్ణ, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం : ఎమ్మెల్యే బేతి

లబ్దిదారులకు సిఎం సహాయనిధి చెక్‌లు అందజేస్తున్న ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి తదితరులు

ఉప్పల్, అక్టోబరు 15 ప్రభాతవార్త : సిఎం సహాయనిధి నిరుపేదలకు వరంలాంటిదని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం హబ్సిగూడ క్యాంపు కార్యాలయంలో ఉప్పల్ డివిజన్‌కు చెందిన పలువురు లబ్దిదారులకు సిఎం సహాయనిధి చెక్‌లు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న పేదలు సిఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఉప్పల్ డివిజన్‌కు చెందిన లక్ష్మికి రూ.60వేలు, బి.లక్ష్మికి రూ.60వేలు, ప్రశాంత్‌కుమార్‌కు రూ.43వేలు, ఎల్లయ్యకు రూ.40వేలు చెక్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు వేముల సంతోష్‌రెడ్డి, మస్క సుధాకర్, నోముల మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజల గుండెల్లో చిరస్మరణీయులుగా కృష్ణ ఉంటారు: తీగల కృష్ణారెడ్డి

సరూర్‌నగర్, నవంబర్ 15 ప్రభాతవార్త: తెలుగు జాతి ప్రజల గుండెల్లో ప్రముఖ సినీ నటుడు, మాజీ ఎంపి సూపర్ స్టార్ కృష్ణ చిరస్మరణీయులుగా ఉంటారని మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి అన్నారు. కృష్ణ మృతి పట్ల తీగల తీవ్ర విచారం వ్యక్తం చేశారు. తాను అయ్యప్ప మాలధారణలో ఉన్నందున కృష్ణ పార్థివదేహాన్ని సందర్శించలేకపోతున్నాననీ అదే విధంగా ఆయన తనయుడైన మహేష్ బాబును పరామర్శించలేకపోయానని తీగల పేర్కొన్నారు. తాను హైదరాబాద్ హుడా చైర్మన్‌గా, నగర మేయర్‌గా ఉన్న సమయంలో అప్పట్లో ఎంపిగా ఉన్న కృష్ణతో తనకు ఉన్న అనుబంధాన్ని ఆయన గుర్తు చేశారు. కృష్ణ మృతి యావత్ తెలుగు జాతి ప్రజలకు తీరని లోటని అన్నారు.

ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిద్దాం : చైర్మన్

సమావేశంలో ప్రసంగిస్తున్న చైర్మన్ వాసుదేవరెడ్డి తదితరులు

మలక్‌పేట, నవంబర్ 15 ప్రభాతవార్త : డిసెంబర్ 3న జరిగే ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకుందామని రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ డా.కె. వాసుదేవరెడ్డి వికలాంగులను కోరారు. మలక్‌పేట వికలాంగుల సంక్షేమ భవన్‌లో వికలాంగ సంఘాల నాయకులతో సంస్థ జెఎండి శైలజ ఏర్పాటు చేసిన సమావేశంలో చైర్మన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎప్పుడులేని విధంగా ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని ఈ సంవత్సరం ఘనంగా నిర్వహించేలా ప్రణాళికను రూపొందించాలని ఆమె వికలాంగుల సంఘాల నాయకుల నుంచి అభిప్రాయాలను సేకరించారు. వికలాంగులకు సంబంధించి ఆటలు, పాటల పోటీలు రాష్ట్ర వ్యాప్తంగా పండుగ వాతావరణంలో నిర్వహించబోతున్నమని, ఆటల నిర్వహణ కోసం జిల్లాకు రూ.50 వేలు కేటాయిస్తున్నామని తెలిపారు. వికలాంగులు ఐక్యమత్యంతో ఉంటే వికలాంగుల సమాజానికి మరింత లబ్ధి చేకూరుతుందన్నారు. వికలాంగుల సమస్యలపై మంత్రి కొప్పుల ఈశ్వర్‌తో సమావేశమై సమస్యల పరిష్కారం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంస్థ జిఎం ప్రబంజన్ రావు, ఎడి రాజేందర్, వికలాంగ సంఘాల నాయకులు నారా నాగేశ్వరరావు, నల్గొండ శ్రీను, గంగారాం తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల భవిష్యత్తు ఉన్నతంగా తీర్చిదిద్దడానికి కృషి : రాజేశ్వర్‌రెడ్డి

బహుమతులను అందజ